వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

మీ లక్ష్మీ దీపపు ఒత్తులు
కార్తీక దామోదర స్వామి కొరకు
ఆర్డర్ చేయండి
నేరుగా మీ ఇంటికే అందించ బడతాయి
పువ్వు ఒత్తులు..కాడ ఒత్తులు..365 ఒత్తులు..కమలం ఒత్తులు
9248547596 శశింకోట
Speed Post and APSRTC DOOR DELIVERY....48 to 72 hours లో

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 42 విశాఖపట్నం, 18 నవంబరు 2022 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

'సిట్‌పై స్టే' పిటిషన్ విచారణ పూర్తి

ఢిల్లీ: అమరావతి భూ కుంభకోణం, ఫైబర్‌నెట్ కుంభకోణాలపై సిట్ విచారణను నిలిపివేస్తూ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ గురువారంతో పూర్తైంది. ఇరుపక్షాల వాదనలు ముగియగా.. తీర్పును రిజర్వ్ చేసింది సుప్రీం ధర్మాసనం.

అంతకు ముందు విచారణ సమయంలో జస్టిస్ ఎం.ఆర్. షా, జస్టిస్ ఎం.ఎం.సుందరేశ్‌లతో కూడిన ధర్మాసనం టీడీపీ నేత వర్ల రామయ్య తరపు న్యాయవాదిపై సుప్రీం కోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. "గత ప్రభుత్వ నిర్ణయాలపై సమీక్ష జరిపే అధికారం లేదంటే ఎలా? అలాంటి వారికి వంద శాతం ఇమ్యూనిటీ ఇచ్చినట్లు కాదా? ఇది ప్రజా ప్రయోజనాలకు వ్యతిరేకం కాదా?.. దురుద్దేశం లేదని చెప్పేందుకే సీబీఐకి ఇస్తామని చెప్పారు కదా? దురుద్దేశం గనుక ఉంటే ఇవన్నీ దర్యాప్తులో తెలుస్తాయి కదా! అని ప్రశ్నించింది.

రాజకీయ వైరుధ్యం వల్ల ఎంక్వేరీ చేయవద్దా?. గత ప్రభుత్వాలు చేసిన నిర్ణయాలపై సమీక్ష జరిపే అధికారమే లేదంటే ఎలా?. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో కీలక విధానాలు, ప్రాజెక్టులలో జరిగిన అవకతవకలపై దర్యాప్తు కోసం ఏర్పాటుచేసిన సిట్? పై స్టే ఇచ్చింది ఏపీ హైకోర్టు. ఈ తీర్పును సుప్రీంకోర్టులో సవాల్? చేసిన ఏపీ ప్రభుత్వం.

తెరచుకున్న శబరిమల అయ్యప్ప కోవెల

ప్రముఖ పుణ్యక్షేత్రం కేరళలోని శబరిమల అయ్యప్పస్వామి ఆలయం తెరుచుకోవడంతో భక్తుల దర్శనాలు ప్రారంభమయ్యాయి. మండలం-మకరవిలక్కు వార్షిక యాత్ర సీజనులో భాగంగా ప్రధాన అర్చకులు ఎన్ పరమేశ్వరన్ నంబూద్రి ఆధ్వర్యంలో ఆలయం ద్వారాలను బుధవారం సాయంత్రం 5 గంటలకు తెరిచారు.శబరిమల అయ్యప్ప భక్తుల సంఖ్యపై పరిమితి లేదు కరోనా వైరస్ మహమ్మారి కారణంగా గత రెండేళ్లుగా రోజుకు 30వేల మంది భక్తులనే అనుమతించిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఏడాది మాత్రం అయ్యప్ప స్వామి దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్యపై ఎలాంటి పరిమితులు లేవని అధికారులు స్పష్టం చేశారు. కాగా, తొలి రోజు 30వేల మంది భక్తులు అయ్యప్పస్వామిని దర్శించుకున్నారని ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డు అధ్యక్షుడు కే అనంతగోపన్ తెలిపారు. కాగా, గత రెండేళ్లుగా ఆంక్షలు ఉండటంతో ఈసారి స్వామి వారిని దర్శించుకునే భక్తులు సంఖ్య 40-50 శాతం పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

తమకు ఎలాంటి దురుద్దేశం లేదన్న కేరళ సర్కారు 2018 సెప్టెంబరు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కొండ గుడి, దాని ప్రాంగణంలో విధులో ఉన్న పోలీసులకుహెూం శాఖ పంపిణీ చేసిన హ్యాండ్‌బుక్‌లో యాత్రికులందరికీ ఆలయంలోకి ప్రవేశం చదానికి అనుమతి ఉంది. భక్తుల ప్రవేశంపై శబరిమల ఆలయంలో విధులో ఉన్న సిబ్బంది దికి పంపిణీ చేసిన పోలీసు హ్యాండ్ బుక్‌లోని ఆదేశాలపై బీజేపీ పెద్ద ఎత్తున ఆందోళనలు చేసింది. భక్తుల నుంచి కూడా వ్యతిరేక వ్యక్తమైంది. దీంతో కేరళ ప్రభుత్వం ఈ పోలీస్ హ్యాండ్ బుక్ రూల్స్ ఆదేశాలను ఉపసంహరించుకుంది. పొరపాటు జరిగిందని, దురుద్దేశం లేదని రాష్ట్ర దేవస్వామ్ మంత్రి రాధాకృష్ణ స్పష్టం చేశారు. మంచి ఉద్దేశంతోనే తాము ఈ రూల్స్ బుక్ తీసుకొచ్చామని వెల్లడించారు.

రాష్ట్రంలో 176 సిల్క్ హబ్‌లు ఏర్పాటు

ఏపీలో యువతకు ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ చెప్పింది. ముఖ్యంగా చదువుకుని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు నైపుణ్యాలు అభివృద్ధి చేసుకునేందుకు వీలుగా స్కిల్ హబ్ ల ఏర్పాటుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే రాష్ట్రంలో కొన్ని స్కిల్ హబ్ లు ప్రారంభం కాగా.. మిగిలిన వాటిని కూడా ఈ సంక్రాంతి కల్లా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఏపీఎస్ఎస్డీసీ ఆధ్వర్యంలో త్వరలో అవిష్కరించబోయే లోగో (చిహ్నం) డిజైన్ ను మంత్రి బుగ్గన పరిశీలించారు.

రాష్ట్రంలో సంక్రాంతి నాటికి 176 స్కిల్ హబ్ ల ఏర్పాటే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు నైపుణ్య, శిక్షణ శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రకటించారు. ఇవాళ విజయవాడలోని రాష్ట్ర ఆర్థిక సంస్థ కార్యాలయంలో స్కిల్ హబ్ లు, కాలేజీల పురోగతిపై మంత్రి బుగ్గన కీలక సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 66 స్కిల్ హబ్ లు చేశార. ఇందులో 2,400 మందికి ఏపీఎస్ఎస్డీసీ శిక్షణ అందిస్తోంది. మిగతా 111 స్కిల్ హబ్ ల ఏర్పాటు దిశగా మంత్రి దిశానిర్దేశం చేశారు.

ప్రతి స్కిల్ హబ్ లో 2 కోర్సుల చొప్పున మొత్తం 222 కోర్సులలో శిక్షణకు సిద్ధంగా ఉండాలని మంత్రి బుగ్గన ఆదేశాలు ఇచ్చారు. 176 స్కిల్ హబ్ లు అందుబాటులోకి తీసుకువచ్చి 10 వేల మందికిపైగా యువతకు నైపుణ్య, శిక్షణ అందించేలా అడుగులు వేయాలన్నారు. శిక్షణ కేంద్రాలలో యువతకు ఆహారం, పరిశుభ్ర, ప్రశాంత వాతావరణం వంటి మౌలిక సదుపాయాలు తీర్చిదిద్దడంలో రాజీపడొద్దని మంత్రి ఆదేశించారు. స్కిల్ కాలేజీలు ఎలా ఉండాలి, క్లాస్ రూమ్ లు, ల్యాబ్, ట్రైనర్ వంటి అంశాలపై ఇవాళ ఆయన సమీక్షించారు. సాంకేతిక విద్య, ఉపాధి, శిక్షణ డైరెక్టర్ లతో ఆయా శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలపైనా ఆరా తీశారు.

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి అస్వస్థత

కోలకతా: కేంద్ర రవాణా, హైవేస్ మంత్రి నితిన్ గడ్కరీ అస్వస్థతస్థ కు గురయ్యారు. పశ్చిమబెంగాల్ రాష్ట్రం లోని సిలిగురిలో ఓ కార్యక్రమానికి హాజరైనఆయన.. స్టేజ్‌స్టే పై ఉండగానే కాస్త అసౌకర్యా నికి గురయ్యారు. వెంటనే అప్రమత్తమైత న అధికారులు.. వైద్యుడిని అగమేఘాల మీద సభావేదిక ఉన్న ప్రాంతానికి తీసుకొచ్చారు.

గ్రీన్ కారిడార్ ఏర్పాటు చేసి మరీ.. వైద్యుడిని తరలించారు. సిలిగురిలోని సేవక్ కంటోన్మెం ట్ పరిధిలో.. ఫోర్ లైన్ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు నితిన్ గడ్కరీ వచ్చారు. వేది కపై ఉన్న గడ్కరీ.. కాసేపటికే కాస్త అసౌ కర్యానికి గురయ్యారు. దీంతో కార్య క్రమాన్ని వెంటనే నిలిపివేశారు.

ఓ గదిలో విశ్రాంతి తీసుకునేం దుకు వెళ్లినళ్లి కేంద్రమంత్రికి మరింత అసౌకర్యంగా అనిపించింది. వెంటనే వైద్యుడిని పిలిపించారు. కేంద్ర మంత్రిని పరీక్షించిన డాక్టర్లు.. ఆయనకు ప్రాథ మిక పరీక్షలు చేశారు. రక్తంలో చక్కెర స్థాయిలు

(మిగతా 2లో)

మరో మహమ్మారి పొంచి ఉంది

కరోనా మహమ్మారి చేసిన విధ్వంసం మర్చి పోకముందే మరో ముప్పు పైన హెచ్చరికలు వస్తున్నాయి. భవిష్యత్తులో మరో మహమ్మారి పొంచి ఉందని భారత్ బయోటెక్ ఇంటర్నే షనల్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ కృష్ణ ఎల్ల వెల్లడించారు. కరోనా వేళ భారత్ బయోటెక్ కో వాక్సిన్ వాక్సిన్ ను ఉత్పత్తి చేసి..మహమ్మారి నియంత్రణలో కీలక భూమిక పోషించింది. కొవిడ-19 నేపథ్యంలో.. ఈసారి జంతుజాలం నుంచి విపత్తు పొంచి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

అంతర్జాతీయ వెటర్నరీ పాథాలజి కాంగ్రెస్ - 2022లో ఈ మేరకు మందస్సుగా అప్రమత్తం గా ఉండాలని సూచించారు. భవిష్యత్తులో ఉత్పన్నమయ్యే మహమ్మారులు.. విపత్తుల ప్రమాదాలను హెచ్చరిస్తూ ప్రకృతి సందేశాలు ఇస్తుందని వివరించారు. కానీ, వాటిని అర్థం చేసుకుని అప్రమత్తం కాకుండా నిర్లక్ష్యం వహి స్తుండటం వల్లే అనేక అనర్థాలు సంభవిస్తు న్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే సమ యంలో మరింత కీలక సమాచారం వెల్లడిం చారు. భవిష్యత్తులో మహమ్మారి జంతువుల్లో పచ్చే అవకాశం ఉందనేది తన అంచనాగా డాక్టర్ కృష్ణ ఎల్ల చెప్పారు. గతంలో స్వైన్ ఫీవర్, బర్డ్‌ఫ్లూ వంటి ద్వారా ప్రకృతి మనకు సంకేతాలు ఇచ్చిందని గుర్తు చేసారు.

కొవిడ్ మహమ్మారికి ముందు 2019 డిసెంబరు 5న బెంగళూరులో జరిగిన ఓ సదస్సులో తాను ప్రసంగించిన విషయాన్ని ప్రస్తావించారు. కొవిడ్ వెలుగులోకి వచ్చే మూడు నెలల ముందుగానే.. ప్రకృతి మనకు కొన్ని సంకేతాలు ఇచ్చిందన్నారు. సార్స్ కోవ్, ఎబోలా వంటి సంకేతాలు వచ్చాయని వివరిం చారు. కానీ వాటిని మనం పట్టించు కోలేదన్నారు. జంతువుల్లో ఆఫ్రికన్ స్వైన్ ఫీవర్, లంపీ స్కిన్ వంటి ద్వారా మరోసారి మనకు సంకేతాలు అందుతున్నాయని అప్రమత్తం చేసారు. మరో ముప్పు పొంచి ఉందని ప్రకృతి హెచ్చరిస్తోందని విశ్లేషించారు. ఆ ముప్పు ఎలా వస్తుందో మనకు తెలియదనని చెప్పారు. ఆ మహమ్మారి ప్రభావం మనుషులపైనే కాకుండ మొత్తం జీవనాధారాలను దెబ్బతీస్తుందని డాక్టర్ కృష్ణ ఎల్ల వెల్లడించారు.

ఆటోడ్రైవర్ల నిర్లక్ష్యం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలో ఆటో డ్రైవర్లు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అనేక చోట్ల ఇష్టానుసారం ఆటోలు నిలిపి ఉంచుతూ ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగిస్తూ ప్రశ్నించిన వారితో దురుసుగా ప్రవర్తిస్తున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తామంటే నెంబరు కావాలా అని అడుగుతున్నారు.

గురువారం ఉదయం పైపోటోలోని ఆటో డ్రైవర్ కారణంగా చాలా సేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. అతడి తెంపరితనాన్ని ఫోటో లో చూడవచ్చు. ఇదే సమస్య ఆశీల్మెట్ట నుంది రామాటాకీస్ రోడ్ లో ప్రతి నిముషం కనిపిస్తుంది.

పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

చంద్రబాబు ఓటమిని అంగీకరించారు : అమర్నాథ్



టీడీపీ అధినేత చంద్రబాబు పై మంత్రి గుడివాడ అమర్నాథ్ కీలక వ్యాఖ్యలు చేసారు. తాజాగా కర్నూలు జిల్లా పర్యటనలో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపైన మంత్రి స్పందించారు. చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలని మంత్రి వ్యాఖ్యానించారు. చంద్రబాబుకు కాదని, టీడీపీకి ఇవే చివరి ఎన్నికలుగా మారుతాయని జోస్యం చెప్పారు. 40 ఏళ్ళ రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు తన ఓటమిని అంగీకరించారని మంత్రి చెప్పుకొచ్చారు.

చంద్రబాబు పోటీ చేయకపోతే రాష్ట్రానికి వచ్చిన నష్టమేమీ లేదన్నారు. తులసి నీళ్ళు పోస్తేనే బ్రతుకుతాను అన్నట్లు చంద్రబాబు మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు రాష్ట్రంలో ఏ వర్గానికి మంచి చేశారని మంత్రి ప్రశ్నించారు. ఏపీ రాజకీయాల్లో చంద్రబాబు ఎక్స్ ట్రా ప్లేయర్ గా అభివర్ణించారు. చంద్రబాబుకు సత్తా ఉంటే 175 అసెంబ్లీ సీట్లు.. 25 లోక్ సభ స్థానాల్లో పోటీ చేస్తానని ప్రకటించాలని సవాల్ చేసారు. అలా చెప్పలేకపోతే 2024 ఎన్నికలే చివరివిగా మారుతాయని చెప్పుకొచ్చారు. అధికారం కోసం తన సతీమణిని కూడా లాగుతున్నారని మంత్రి పైర్ అయ్యారు.

చంద్రబాబు తన ఓటమిని గుర్తించే ముందు నుంచే ఈ రకమైన వ్యాఖ్యలు చేస్తున్నారని.. ఎవర్సి ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేయాలనుకుంటున్నారంటూ మంత్రి అమర్నాథ్ వ్యాఖ్యానించారు. తాజాగా కర్నూలు పర్యటనలో భాగంగా చంద్రబాబు టీడీపీని గెలిపిస్తే సరే, లేకుంటే తనకు ఇవే చివరి ఎన్నికలని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ వేదికగా కొద్ది నెలల క్రితం తాను చేసిన శపథం గురించి

(మిగతా 2లో)

9వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 9 వ వార్డు పరిధిలోని సంజయ్ గాంధీ కాలనీ లో సుమారు 20 లక్షల రూపాయలతో సామాజిక భవనం అదనపు అంతస్తు నిర్మాణానికి విశాఖ నగర పాలక సంస్థ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి వీఎంఆర్డీఎ చైర్ పర్సన్, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్క రమ్మని విజయనిర్మల, స్థానిక కార్పొరేటర్ కోరుకొండ వెంకటరత్న స్వాతి దాస్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు జగనన్న ప్రభుత్వం ఎప్పుడూ ముందే ఉంటుందని నేడు "గడప గడప" కు మన ప్రభుత్వం నిధులతో సుమారు 20 లక్షల వ్యయంతో సంజయ్ గాంధీ కాలనీ లో సామాజిక భవనం అదనపు అంతస్తు నిర్మాణానికి శంకుస్థాపన చేసామని, అంతేకాకుండా వార్డులో అనేక మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయించామని, వార్డులో ప్రధాన సమస్యలు త్రాగునీరు పారిశుద్ధ్యం వీధి దీపాలు లాంటి మౌలిక వసతులు కలపనే కాకుండా రోడ్లు కాలువల నిర్మాణము తో పాటు ఆహ్లాదం కలిగించే పార్కుల అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు సంజయ్ గాంధీ కాలనీ సమస్యలను స్థానిక ప్రజలు కార్పొరేటర్ తో కలిసి ఒక వినతి పత్రాన్ని అందించారని ప్రతి అంశాన్ని పరిగణలోకి తీసుకొని సమస్యలను పరిష్కరిస్తామని మేయర్ హామీ ఇచ్చారు. అనంతరం విశాలాక్షి నగరలో జీవీఎంసీ స్థలం అన్యాక్రాంతం కాకుండా సుమారు 40 లక్షల వ్యయంతో 25 సెంట్లు భూమిలో కమ్యూనిటీ పార్కు నిర్మాణానికి వీఎంఆర్డీఎ చైర్ పర్సన్ అక్రమాన్ని విజయనిర్మల, స్థానిక కార్పొరేటర్ స్వాతి తో కలిసి శంకుస్థాపన చేశామని, ప్రభుత్వ భూములు పరుల పాలు పడకుండా కాపాడవలసిన బాధ్యత మన అందరిపై ఉందని అందుకు గ్రామ పెద్దల సహకారం ఎంతో అవసరమని, నేడు కమ్యూనిటీ పార్కు ప్రహరీ గోడ నిర్మించి అందులో సందర్శకులు ఆ ప్రాంత ప్రజలు అవసరం మేరకు వాకింగ్ ట్రాక్, బెంచీలు, పిల్లల ఆట

(మిగతా 2లో)

డిసెంబర్ 17న ఏయూ పూర్వవిద్యార్థుల వార్షిక సమావేశం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల వార్షిక సమావేశాన్ని డిసెంబర్ 17న నిర్వహిస్తున్నట్లు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తెలి పారు. గురువారం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ సంవత్సరం పూర్వ విద్యార్థుల సంఘం వార్షిక సమావేశానికి ముఖ్య అతిథిగా ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు ఎన్.ఆర్ నారాయణ మూర్తి హాజరవుతున్నారన్నారు. ప్రత్యేక అతిథిగా అవంతి ఫీడ్స్ లిమిటెడ్ సీఎండీ ఏ.ఇంద్ర కుమార్ హాజరవుతారు. సమా వేశానికి ఏయూ పూర్వవిద్యార్థుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, జీఎం ఆర్ సంస్థల అధినేత జి.ఎం. రావు (జీఎంఆర్) అధ్యక్షత వహిస్తారు. దేశం గర్వించే సంస్థ ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు ఎన్.ఆర్ నారాయణ మూర్తి ఒక రోజు మెత్తం ఏయూలో పర్యటిస్తారని, ఏయూలో నెలకొల్పిన ఇంక్యుబేషన్ సెంటర్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఫార్మా విభాగం, అమెరికన్ కార్నర్ వంటివి సందర్శిస్తారన్నారు.

విశాఖలో ఇటీవల ఇన్ఫోసిస్ సంస్థ సేవలు ప్రారంభం కావడం, యువతకు రోల్ మోడల్‌గా నిలుస్తున్న వ్యక్తి ఏయూ ముఖ్య అతిథిగా హాజరు కావడం ఏయూకు గర్వకారణంగా నిలుస్తాం దన్నారు. త్వరలో ఇథియోపియాలో ఏయూ పూర్వవిద్యార్థుల సంఘం కార్యాలయాన్ని ప్రారంభిస్తామన్నారు.

2023 ఏప్రియల్ 26 నుంచి ఏయూ శతాబ్ది ఉత్సవాల సమారోహణ కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు. 2025 ఏప్రియల్ 26 నుంచి శతాబ్ది సంవత్సరం ఉత్సవాలు జరుగుతాయన్నారు. కార్య క్రమ వివరాలతో కూడిన పోస్టర్‌ను వీసీ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఆచార్య బీల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఏ.మన్మోహన్, రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య

(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి అస్వస్థత

పడిపోయినట్లు వైద్యుడు గుర్తించారు.

అనంతరం, సెలైన్ ఎక్కించారు. చికిత్స తర్వాత నితిన్ గడ్కరీని డార్జిలింర్జీ గ్ ఎంపీ రాజా బిస్తా తన ఇంటికి తీసుకెళ్లారు. అక్కడ ఆయనకు చికిత్స కొనసాగుతోందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. మరోవైపు, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అస్వస్థతకు గురయ్యారన్న వార్త తెలుసుకున్న వెంటనే ప్రధాని నరేంద్ర మోడీ సంబంధిత అధికారులకు ఫోన్ చేశారు. గడ్కరీ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.

మరోవైపు, పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ కూడా నితిన్ గడ్కరీ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. పరిస్థితిని పర్యవేక్షించాలని పోలీస్ కమిషనర్ కు ఆమె ఆదేశించారు.

చంద్రబాబు ఓటమిని అంగీకరించారు : అమర్నాథ్

చంద్రబాబు విపరించారు. ప్రస్తుతం టీడీపీ గాలి వీస్తోందని, వైసీపీ కొట్టుకుపోవటం ఖాయమని చెప్పుకొచ్చారు. ఇప్పుడు ఈ వ్యాఖ్యల పైన వైసీపీ మంత్రులు మండిపడుతున్నారు. చంద్రబాబు తనకు ఓడిపోతానని తెలిసి..ఇటువంటి మాటలు మాట్లాడుతున్నారంటూ ఫైర్ అవుతున్నారు.

9వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పరకలాలు, విశ్రాంతి కొరకు అహ్లాదంగా పార్కును తీర్చిదిద్దడం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయం సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 17న ఏయూ పూర్వవిద్యార్థుల వార్షిక సమావేశం

వి.కృష్ణమోహన్,జనరల్ సెక్రటరీ ఆచార్య బి.మోహన వెంకట రామ్, సంయుక్త కార్యదర్శి కుమార్ రాజ, జిఎంఆర్ ప్రతినిధులు రామకృష్ణ, భువన, తదితరులు పాల్గొన్నారు.

ఏపీ మంత్రి ఉషశ్రీ చరణ్‌పై నాన్ బెయిలబుల్ వారెంట్

2017లో ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా నియమావళి ఉల్లంఘన. బ్రహ్మసముద్రం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు. విచారణకు పదే పదే గైర్హాజరు కావడంతో నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన కేసులో ఆంధ్రప్రదేశ్ మహిళా, శిశుసంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్‌పై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయింది.

ఈ కేసులో ఆమెతోపాటు మరో ఏడుగురు విచారణకు పదేపదే గైర్హాజరు కావడంతో కళ్యాణదుర్గం జూనియర్ సివిల్ జడ్జ్ సుభాన్ నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేశారు.

కేసు పూర్తి వివరాల్లోకి వెళ్తే.. ఎమ్మెల్సీ ఎన్నిక వేపథ్యంలో నియమావళిని ఉల్లంఘించినందుకు 27 ఫిబ్రవరి 2017న ఉషశ్రీ చరణ్‌పై అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి ఆమె ర్యాలీ నిర్వహించారంటూ అప్పటి తహసీల్దార్ డీవీ సుబ్రహ్మణ్యం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సెక్షన్ 188 కింద ఉషశ్రీతోపాటు మరో ఏడుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

కేసు విచారణకు నిందితులు పదేపదే గైర్హాజరు కావడంతో కోర్టు నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది.

రోస్ అవెన్యూ కోర్టు దగ్గర కనికారెడ్డి

ఢిల్లీ: రౌస్ అవెన్యూ కోర్టు దగ్గర ఇటీవల ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్టైన శరత్‌చంద్రారెడ్డి భార్య కనికారెడ్డి హల్‌చల్ చేశారు. లిక్కర్ స్కామ్ కేసులో శరత్‌చంద్రారెడ్డిని కోర్టుకు ఈడీ అధికారులు తీసుకొచ్చారు. శరత్‌చంద్రారెడ్డిని చూసేందుకు కోర్టుకు కనికారెడ్డి వచ్చారు. కోర్టు దగ్గర ఫొటో తీయడానికి ప్రయత్నించిన మీడియా ప్రతినిధులకు ఆమె వార్నింగ్ ఇచ్చారు. తన ఫొటోలు తీస్తే కేసు పెడతానని బెదిరించారు. సంచలనం సృష్టించిన ఢిల్లీ మద్యం కుంభకోణంలో.. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి మరో లింకు బయటపడిన విషయం తెలిసిందే. ఈ స్కామ్‌లో డబ్బు హవాలా మార్గంలోనే కాక.. బేగంపేట విమానాశ్రయం నుంచి 'హవా' (విమాన) మార్గంలో కూడా దేశంలోని పలుప్రాంతాలకు పెద్ద ఎత్తున తరలిపోయినట్లు ఈడీ దర్యాప్తులో వెల్లడైందని తెలుస్తోంది. ఈ వాయురవాణా వెనుక కీలక సూత్రధారి కనికారెడ్డి అని ఈడీలోని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఆమె సంస్థకు చెందిన చార్టర్డ్ విమానాల్లోనే హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయం నుంచి ఇతర ప్రాంతాలకు నగదును తరలించారని నిరూపించే ప్రాథమిక ఆధారాలు ఈడీకి లభ్యమైనట్లు తెలిసింది. దేశంలోని ఇతర ప్రధాన విమానాశ్రయాల తరహాలో.. బేగంపేట విమానాశ్రయంలో స్క్రీనింగ్ పాయింట్లు లేకపోవడం, వీఐపీల వాహనాలు నేరుగా రన్‌వేపై విమానాల దగ్గరి దాకా వెళ్లే వీలుండడం వంటి వెసులుబాట్లను ఇందుకు ఉపయోగించుకున్నట్లు ఈడీ భావిస్తోంది.

రోడ్ సేఫ్టీ అధికారులు జివిఎంసి సందర్శన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం ఢిల్లీ రోడ్ సేఫ్టీ అధికారులు జివిఎంసి కమిషనర్ పి రాజా బాబును గురువారం కలిశారు. ఈ సందర్భంగా జివిఎంసి కమిషనర్ తో ఢిల్లీ నుండి వచ్చిన రోడ్ సేఫ్టీ ప్రతినిధులు జివిఎంసి పరిధిలో రోడ్ సేఫ్టీ పై తీసుకుంటున్న చర్యలు, అవలంబిస్తున్న పద్ధతులను కమిషనర్ ని అడిగి తెలుసుకున్నారు. నగరంలో ఎటువంటి రోడ్డు ప్రమాదంలు జరగకుండా, రోడ్ల నిర్మాణం తో పాటు హోర్డింగుల ఏర్పాటు తదితర అంశాలపై ఇంతవరకు వేసిన రోడ్లపై ఆడిట్ చేయడంతోపాటు, రోడ్ల భద్రతపై సూచనలు, సలహాలు ఇస్తారని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు నిర్మూలనకు భద్రతాపరమైన చర్యలు చేపట్టేందుకు రోడ్డు భవనాల శాఖ, పోలీసులు శాఖతోపాటు జివిఎంసి రోడ్లను పరిశీలిస్తారని కమిషనర్ తెలియజేశారు.

ఈ సమావేశంలో ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, పట్టణ ప్రణాళిక అధికారి సురేష్, యుసిడి ప్రాజెక్ట్ డైరెక్టర్ పాపు నాయుడు, పర్యవేక్షక ఇంజనీరు సత్యనారాయణ రాజు, రోడ్ సేఫ్టీ మెంబర్లు, జివిఎంసి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు నిర్ణయాలపై జగన్ సర్కార్ సిట్-సుప్రీం విచారణ పూర్తి

ఏపీలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గతంలో చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న పలు నిర్ణయాలపై దర్యాప్తు కోసం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేసింది. ఈ సిట్ దర్యాప్తు పూర్తి చేసినా పెద్దగా ఆశ్చర్యాలేవీ బయటపడలేదు. అదే సమయంలో సిట్ ఏర్పాటుపై టీడీపీ నేతలు హైకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన హైకోర్టు.. సిట్ దర్యాప్తుపై స్టే ఇచ్చింది. అయినా వైసీపీ ప్రభుత్వం పట్టు వీడలేదు.

చంద్రబాబు హయాం నిర్ణయాలపై సిట్ దర్యాప్తు ముందుకు సాగకుండా హైకోర్టు ఇచ్చిన స్టేపై వైసీపీ సర్కార్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టులో ఇవాళ మరోసారి విచారణ జరిగింది. ఈ సందర్భంగా వైసీపీ సర్కార్ హైకోర్టు స్టే తర్వాత కూడా సిట్ విచారణ సాగించి ఎఫిడవిట్ నమోదు చేయడంపై సుప్రీంకోర్టు విస్మయం వ్యక్తం చేసింది. అయితే ప్రభుత్వ న్యాయవాది మాత్రం సర్కార్ కు ఆ అధికారం ఉందని సుప్రీంకోర్టుకు తెలిపారు. అనంతరం ఇరుపక్షాల వాదోపవాదాలు విన్న సుప్రీంకోర్టు విచారణ పూర్తయినట్లు ప్రకటించి తీర్పును రిజర్వ్ చేసింది.

సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా ఇవాళ కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ప్రతివాదులైన టీడీపీ నేతల తరపున సీనియర్ కౌన్సిల్ సిద్దార్థ దవే వాదించారు. రాజకీయ దురుద్దేశంతోనే సిట్‌ను ఏర్పాటు చేశారని సిద్దార్థ దవే సుప్రీం దృష్టికి తెచ్చారు. దీంతో చంద్రబాబు ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాలపై సిట్ దర్యాప్తు ఔచిత్యాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. నిన్న ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ తన వాదనలు వినిపించారు. దీంతో వాదనలు ముగిశాయి.

త్రాగు నీటికి పెద్దపీట

అనకాపల్లి/చీడికాడ, (విశాఖ సమాచారమ్): గిరిజన గ్రామాల్లో ప్రజల నీటి అవసరాల కోసం కోనం సచివాలయం శివారు గ్రామాలలో 3.15 కోట్ల రూపాయలతో ప్రతి గ్రామానికి వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేసి ఇంటింటికి ఉన్న నీటి అవసరాలను తీర్చునట్లు గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి తెలిపారు. అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్తూ సంక్షేమ పథకాల మొత్తాలను తెలుపుతూ పర్యటించారు.

యువతను, వృద్ధులను తనదైన శైలిలో పలకరిస్తూ వారి అవసరాలు తెలుసుకున్నారు. ఎటువంటి అదరణ లేని వృద్ధులకు మంత్రి ఆర్థిక సహాయాన్ని అందించారు. గుడివాడ రోడ్డు నుండి చెరుకుపల్లి వరకు గల 1.5 కిలోమీటర్ల పరిధిలోని రోడ్డు నిర్మాణానికి 90 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. మంచాల గదబూరు లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నాడు - నేడు ద్వారా అధునీకరించిన 18.00లక్షలు రూపాయలను మంత్రి ప్రారంభించారు.

శివారు గ్రామాలన్నిటికి పూర్తి స్థాయిలో డ్రైనేజీ, సి,సి రోడ్డు ఏర్పాటుకు ప్రణాళికలు పూర్తి చేశామని మంత్రి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతనిధులు, అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

మాటిచ్చిన 24 గంటల్లోనే చేసి చూపించిన నారా లోకేశ్

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంగళగిరి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. తాజాగా, పొట్నూరుపాడు దేవుని మాన్యం ప్రాంతంలో యుద్ధప్రాతిపదికన 7 రోడ్లు వేయించారు.

ఈ నెల 15వ తేదీన మంగళగిరి నియోజకవర్గంలో నిర్వహించిన 'బాదుడే బాదుడు' కార్యక్రమంలో లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవుని మాన్యం ప్రాంత ప్రజలు తమ రోడ్ల దుస్థితిని లోకేశ్ కి చూపించారు. వారి పరిస్థితి పట్ల లోకేశ్ వెంటనే స్పందించారు.

ఈ దుర్మార్గ ప్రభుత్వం అడ్డుకోకుండా వుంటే 48 గంటల్లో మీ రోడ్ల సమస్య పరిష్కరిస్తానని అక్కడిక్కడే హామీ ఇచ్చారు. 24 గంటలు పూర్తి కాక ముందే... మొల్లపాడలు, గుంతలతో రూపురేఖలు మారిన రోడ్ల మరమ్మతులు ఆరంభించారు. జంగిల్ క్లియరెన్స్ చేయించి, గుంతలు పూడ్చిన తరువాత కంకర చిప్స్ తో ఏడు రోడ్లను సిద్ధం చేయించారు.

రాత్రి తమ రోడ్ల ఇబ్బందులు తెలుసుకుని, 24 గంటల్లో ఇళ్లకు వెళ్లేందుకు సాఫీగా రోడ్లను వేయించారంటూ స్థానికులు లోకేశ్ కు చేనోళ్ల కృతజ్ఞతలు తెలిపారు. తమ ఇళ్లు కూలగొట్టడానికి జగన్ రెడ్డి జేసీబీలు పంపిస్తుంటే... తమ ఇళ్లకు దారి వేసేందుకు నారా లోకేశ్ జేసీబీలు పంపిస్తున్నారని ఉండవల్లి దేవుని మాన్యం ప్రాంతీయులు సంతోషం వ్యక్తం చేశారు.

లోకేశ్ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజా సమస్యల పట్ల స్పందిస్తున్న తీరు మంగళగిరి ప్రజలను ఆకట్టుకుంటోంది. 'బాదుడే బాదుడు' కార్యక్రమంలో భాగంగా నారా లోకేశ్ ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారు. ఆపదలో వున్నవారిని ఆదుకుంటున్నారు.

తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను సొంత సొమ్ము వెచ్చించి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమస్యలైతే నేరుగా సంబంధిత అధికారి ప్రజాప్రతినిధులకు విన్నవిస్తున్నారు. వారు స్పందించకపోతే... తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్య లేకుండా చేసే బాధ్యత తాను తీసుకుంటున్నారు.

ఏయూలో ప్రపంచ తత్వశాస్త్ర దినోత్సవం

ఈరోజు ఆంధ్ర విశ్వవిద్యాలయం తత్వశాస్త్ర విభాగంలో ప్రపంచ తత్వశాస్త్ర దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది.. భారతీయ శాస్త్ర పరిశోధన సంస్థ న్యూఢిల్లీ వారి ప్రోత్సాహంతో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ జివిడివి ప్రసాద్ రెడ్డి గారు హాజరై ప్రపంచ0 శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంత అభివృద్ధి చెందిన మానవుని అవశ్యకత మానవ సంబంధాలు ఎప్పటికీ కొనసాగవలసిందేనని, మానవ మనుగడ రానున్న కాలంలో యాంత్రికరణగా మారిపోతుందని రాబోయే తరాలు అద్భుతాలు చూడనున్నాయని సాంకేతిక ఎంత పెరిగినప్పటికీ మానవునిలో మానవత్వం అనేది విడదీయరానిది అదేవిధంగా కాలానుగుణంగా మానవుడు సాంకేతికతను అభివృద్ధి చేసుకోవాలని ఎంత ఉన్నత చదువులక్ చేరిన సాంకేతిక పరిజ్ఞానం లేకపోతే రోజు గడిచే పరిస్థితి ఇప్పుడు లేదని . కావున విద్యార్థులు తప్పనిసరిగా శాస్త్ర సాంకేతిక రంగాలపై అవగాహన తో పాటుగా మానవుడు నైతిక విలువలు పీటిపై ఆధారపడి జీవించవలసిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కేర్ రజనీ గారు మాట్లాడుతూ సోక్రటీస్ జన్మదిన గా భావించిన తత్వ శాస్త్ర దినోత్సవాన్ని యునస్కో2002. నేడు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అన్ని తత్వ శాస్త్ర విభాగాలు సంస్థలు ఈ కార్యక్రమం నిర్వహించవలసిందిగా చించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎం వి కృష్ణ అయ్య గారు మాట్లాడుతూ భారతీయ తత్వశాస్త్ర అభివృద్ధిలో ఆంధ్ర విశ్వవిద్యాలయ తత్వశాస్త్ర విభాగ పాత్ర ఏనాలేనిది అని,వేదాంతం పై జరిగినటువంటి పరిశోధనలు ఎంతో

విలువైనవని వీటికి తోడ్పాటున అందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఆచార్య కొత్త సచ్చిదానందమూర్తి ఆచార్య పి రాజు మొదలైన వారి కృషి అమోఘం అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి తత్వశాస్త్ర విభాగ అధిపతి ఆచార్య వానపల్లి వెంకట్రావు అజక్కత్త వహించితత్వశాస్త్ర విభాగం నగర ప్రజలకు సమస్యలు పరిష్కరించడంలో ఫిలాసఫీ కాల్ కౌన్సిలింగ్ ద్వారా పరిష్కారం చూపగలదని దీనికోసం ప్రత్యేకమైన డిప్లమా కోర్స్ నిర్వహించనున్నామని తెలియజేశారు. కార్యక్రమానికి అనేకమంది ఆచార్యులు పరిశోధకులు విద్యార్థులు హాజరయ్యారు.

పంచాంగం

శుక్రవారం 18-11-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
కార్తీక మాసం

తిథి : బ. నవమి ఉ. 09.31
నక్షత్రం : పుబ్బ రా. 11.04
వర్జ్యం : ఉ. 05.55 ల 07.35

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607

భార్య ఇంటికి ఆభరణం!!

(నేడు ప్రపంచ వివాహ దినోత్సవం)

భరించేది భార్య, బ్రతుకు నిచ్చేది భార్య, చెలిమి నిచ్చేది భార్య చేరదీసేది భార్య ఆకాశాన సూర్యుడు లేకపోయినా... ఇంట్లో భార్య లేకపోయినా... అక్కడ జగతికి వెలుగుండదు. ఇక్కడ ఇంటికి వెలుగుండదు.

భర్త వంశానికి సృష్టికర్త, మొగుడి అంశానికి మూలకర్త, కొంగు తీసి ముందుకేగినా... చెంగు తీసి మూతి తుడిచినా... ముడిచినా, తనకు లేరు ఎవరు సాటి, ఇల లో, తను లేని ఇల్లు... కలలో.... ఊహకందని భావన...

బిడ్డల నాదరించి... పెద్దల సేవలో తరించి, భర్తని మురిపించి.. మైమరపించి... బ్రతుకు మీద ఆశలు పెంచి... చెడు ఆలోచనలు త్రుంచి... భ్రమరం లా ఎగురుతూ... భర్త ను భ్రమల నుండి క్రిందకు దించుతూ... కళ్ళు కాయలు కాచేలా... భర్త జీవితాన పువ్వులు పూచేలా చేసిన జీతం లేని పని మనిషి... జీవితాన్ని అందించే మన మనిషి ... ఏమిచ్చి తీర్చుకోగలం భార్య రుణం, ఆమెకు భారం కాకుండా ఉండడం తప్ప. అదే భార్యకు మనమిచ్చే విలువైన ఆభరణం.

చంద్రబాబు కోరిక తీర్చేక నెరవేరుతుంది: బాత్చే సత్యనారాయణ

ఇవే తనకు చివరి ఎన్నికలు అని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారని... ఆయన కోరిక తప్పకుండా నెరవేరుతుందని ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. దేవుడు "తథాస్తు" అంటారని వ్యాఖ్యానించారు. చంద్రబాబు ఎప్పటికీ ముఖ్యమంత్రి కాలేరని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజలు మూడుసార్లు అవకాశం ఇచ్చారని... అన్నిసార్లు ఆయన మోసం చేశారని విమర్శించారు. అసెంబ్లీలో తన భార్యను కించపరిచారంటూ సానుభూతి కోసం చంద్రబాబు డ్రామాలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

మరోవైపు మాజీ మంత్రి కురసాల కన్నబాబు మాట్లాడుతూ, చంద్రబాబుకు 2024 ఎన్నికలే చివరివని అన్నారు. ఈ విషయం ప్రజలకు ఎప్పుడో తెలుసని... చంద్రబాబుకే ఈ విషయం తెలియడానికి చాలా కాలం పట్టిందని ఎద్దేవా చేశారు. ఇప్పటికే కుప్పం కూడా చంద్రబాబు చేజారిపోయిందని అన్నారు.

ఆస్తులు సంపాదించే మార్గం నాకు.. కాకట్టు పెట్టడం జగన్‌కు తెలుసు

కర్నూలు జిల్లా: అభివృద్ధిలో ఏపీ చివరి స్థానంలో ఉందని, విద్యార్థులను గంజాయి మత్తులోకి దించుతున్నారని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. గురువారం కర్నూలు జిల్లా ఆదోనిలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'డబ్బులు సంపాదించే మార్గం నాకు తెలుసు.. ఆస్తులు తాకట్టు పెట్టే మార్గం జగన్‌కు తెలుసు'అని అన్నారు. తనపై కేసు పెట్టేందుకు వైస్సార్ కూడా సాహసించలేద న్నారు. ఎన్నికలు ఎప్పుడు పెట్టినా టీడీపీ సిద్ధంగా ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు.

ఆదోనిలో స్థానికంగా ఇసుక దొరకడం లేదు.. కానీ హైదరాబాద్, బెంగళూరులో దొరుకుతోందని.. సాయంత్రానికి తాడేపల్లి నివాసానికి లారీల్లో డబ్బులు చేరుతున్నాయని చంద్రబాబు అన్నారు. ఉడీ దాడుల భయంతోనే జగన్ వైన్ షాపుల్లో.. ఆన్‌లైన్ పేమెంట్లు తీసుకోవడం లేదని ఆరోపించారు. నాసిరకం పత్తి విత్తనాలతో రైతులు నిండా మునిగారన్నారు. ఒకే రాజధాని కావాలని ఆదోని ప్రజలు చెబుతున్న విషయాన్ని.. తాడేపల్లి నివాసంలో ఉన్న జగన్, పేటీఎం బ్యాచ్ చూడాలన్నారు. సీఎం జగన్‌కు ధమ్కీలే.. ఆదోని వచ్చి మూడు రాజధానుల గురించి అడగాలన్నారు.

విశాఖ సమాచారమ్
శుక్రవారం 18-11-2022

పరమ శివుడి రహస్యాలివి

అనేక పురాణాలు, కథలు, శివ పురాణంలోను శివుడి కుమార్తెల గురించి ప్రస్తావించారు. శివ పురాణంలోని రుద్ర సంహితలో శివుడి కూతుళ్ల గురించి ప్రస్తావించారు. శివుడికి అశోక సుందరి, జ్యోతి, మానస అనే ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. శివుడిని చూడగానే మనకి కొన్ని గుర్తుకు వస్తాయి. అవి ఏంటి అంటే చేతిలో త్రిశూలం, మెడలో పాము, డమరుకం, అర్ధచంద్రాకార నెలవంక, నంది.

త్రిశూలం: శివుడు ఎంచుకున్న ఆయుధమే త్రిశూలం. దీని మూడు కొనలు కోరిక, చర్య, జ్ఞానం అనే మూడు శక్తులను సూచిస్తాయి.

నెలవంక: నెలవంక చంద్రుడు శివుడిని తరచుగా తన 'జటా' ఒక అర్ధ చంద్రాకార చంద్రుని కళా రూపాలతో చిత్రీకరించారు. చంద్రుడు వృద్ధి చెందటం, తగ్గిపోవటం అనేది ప్రకృతి అత్యంత శాశ్వతమైన చక్రాన్ని సూచిస్తుంది. హిందూ మతం క్యాలెండర్ ఈ ప్రక్రియపై ఆధారపడి ఉంటుంది.

పాము: శివుడు ఆయన మెడ చుట్టూ 3 సార్లు చుట్టబడిన ఒక పామును ధరిస్తారు. పాము యొక్క 3 చుట్టలు భూత, వర్తమాన, భవిష్యత్తు కాలాలను సూచిస్తాయి. పాము హిందువులు పూజించే పవిత్రమైన ప్రాణిగా చెప్పవచ్చు.

డమరుకం: శివునితో సంబంధం కలిగిన ఒక చిన్న డ్రమ్ వంటి వాయిద్యం. శివ కళాత్మక అభివృద్ధి స్వాధీన సమయంలో డమరుకం లయతో నాట్యం చేస్తారు.

నంది: శివునికి అతి దగ్గరలో ఉన్న ఆప్తమిత్రులలో ఒకటి. ఎందుకంటే నంది అన్ని శివాలయాల వెలుపల వుంటుంది. శివ భక్తులు తమ కోరికలను శివునికి విన్నవించమని నంది చెవుల వద్ద గుసగుసగా చెప్పుకుంటారు.

మూడో కన్ను: శివుని చిహ్నాలలో ఒకటిగా మూడో కన్నును చెప్పవచ్చు. ఆయన నుదుటిపైన మధ్యభాగంలో మూడో కన్ను ఉంటుంది. అయన చాలా కోపంతో చెడు నాశనం కోరుకున్నప్పుడు మాత్రమే మూడో కన్ను తెరుచుకుంటుంది. అప్పటి నుండి మూడో కన్ను జ్ఞానం, సర్వవ్యాపకత్వానికి ఒక చిహ్నంగా మారింది. అట్టకట్టుకొని ఉన్న జుట్టు సాధార ణంగా శుభ్రంగా లేని సంకేతంగా కనిపిస్తుంది. కానీ శివుడి విషయంలో అతను ప్రాపంచిక ఆలోచనలకు మించినదిగా ఉంటుంది. శివుని అట్టకట్టుకొని జుట్టు లేదా 'జటా' అందం. పవిత్రమైన ప్రా మాణిక నిర్వచనాలకు మించి ఉన్నట్టు చూపిస్తుంది. ఇవ్వన్నీ కూడా పరమ శివుడి గురించి తప్పకుండ తెలుసుకోవాల్సిన కొన్ని నిజాలు.

స్టీల్‌ప్లాంట్ రక్షణకై నవంబరు 22న నిరసన దీక్షలను జయప్రదం చేయండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని కోరుతూ జివియంసి గాంధీ విగ్రహం వద్ద జరుగుతున్న రిలే నిరసన దీక్షలు నవంబరు 22 నాటికి 600 రోజులకు చేరుతున్నాయి. ఈ సందర్భంగా నవంబరు 22న మోడీ ప్రభుత్వానికి పెద్దఎత్తున నిరసన తెలియజేయాలని అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి పిలుపునిచ్చింది.

ఈ రోజు జగదాంబ వద్ద గల సెబటియు ఆఫీస్‌లో అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నవంబరు 22 నాటికి జివియంసి గాంధీ విగ్రహం వద్ద జరుగుతున్న నిరసన దీక్షా శిబిరానికి 600 రోజులు పూర్తి అవుతున్నాయన్నారు. ఈ నెల 11,12 తేదీల్లో గౌ? ప్రధాని నరేంద్రమోడీ గారు విశాఖలో పర్యటించారని ఈ సందర్భంగా స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపుతామని ప్రకటన చేస్తారని భావించాం. కానీ విశాఖ ప్రజలకు, ఆంధ్రరాష్ట్ర ప్రజలకు మోడీ తీవ్ర నిరాశను మిగిల్చారు. స్టీల్‌ప్లాంట్, విభజన చట్టం హామీలు అమలుపై ఏ విధమైన ప్రకటన చేయకపోవడం అన్యాయమన్నారు. మోడీ రాక సందర్భంగా వందలాది మంది కార్యకర్తలను, నాయకులును, గృహనిర్బంధం, ముందుస్తు అరెస్టులు చేయడాన్ని జెఎసి తీవ్రంగా ఖండిరచింది. మోడీ స్టీల్‌ప్లాంట్‌పై మాట్లాడకపోవడాన్ని నిరశిస్తూ ఈ నెల 22వ తేదీన జివియంసి గాంధీ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున నిరసన తెలపాలని పిలుపునిచ్చింది. మోడీ విశాఖ పర్యటన అనంతరం తెలంగాణాలో సింగరేణి గనులను ప్రైవేటుపరం చేయనని ప్రకటించడం చూస్తే ఇది పూర్తిగా రాజకీయ దురుద్దేశంతోనే జరిగిందన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడంలో పూర్తిగా విఫలం అయిందన్నారు. ప్రజలు, కార్మికులు దీనిని కాపాడుకోవడానికి పెద్ద ఎత్తున మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జెఎసి ఛైర్మన్ ఎం.జగ్గునాయుడు, వైస్ ఛైర్మన్లు పద్మాల రమణ, బి.నాగభూషణం, కన్వీనర్‌లు మస్తాన్నప్పు, వై.కొండయ్య పాటు జెఎసి నాయకులు ఎం.ఎస్.క్రిష్ణ, వెంకటలక్ష్మి, సెబటియు ప్రధాన కార్యదర్శి అర్.కె.ఎస్.వి.కుమార్, ఎఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎం.మన్మధరావు, ఐద్వా అధ్యక్షురాలు బి.పద్మ, రైతు సంఘం నాయకులు జి.నాయినబాబు, ఐఎన్‌టియుసి సెక్రటరీ కె.ఈశ్వరరావు, వైఎస్ఆర్‌టియుసి నాయకులు ఎస్.చంద్రశేఖర్, మోటారు ట్రాన్స్‌పోర్టు జనరల్‌సెక్రటరీ జి. అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా కోటి తులసి పత్రి, కుంకుమ పూజలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెం శ్రీ గౌరీ పంచాయతన దేవాలయంలో కోటి తులసి పత్రి , కోటి కుంకుమ పూజలు గురువారం ఏడవ అర్చక ఎగ్జామినర్ బంకుపల్లి సత్యనారాయణ వెంపరాల చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. యాగశాలలో శ్రీ లక్ష్మీ నారాయణ స్వాములను108 దంపతులిచే కోటి తులసి అర్చన, కోటి కుంకుమ పూజలు ఘనంగా జరిగాయి.ఈ పూజలో అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైర్మన్ పలకా యశోద రవి దంపతులు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు అంపాలు గోపాలకృష్ణశర్మ, పాండురు సూర్యనారాయణ మూర్తి తో పాటు 30 మంది అర్చకులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వేద పండితుల వేదమంత్రాలతో ఈ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. యాగశాల వద్ద శిల్పకారుడువిల్లూరి పరమేశ్వరరావు రూపొందించిన భూదేవి శ్రీదేవి సమేత శ్రీమన్నారాయణ విగ్రహాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహకులు శ్రీ గౌరీ సేవా సంఘం ఆలయ కమిటీ అధ్యక్షులు బొడ్డేడ సన్యాసినాయుడు ,.కార్యదర్శి ,బుద్ధ రమణాజి, కోశాధికారి కర్రి శివ సూర్యనారాయణ, .అళ్ల రామలక్ష్మిసర్పంగరావు,.పెంటకోట బాలకృష్ణ,.పెంటకోట ఉమామహేశ్వరరావు, సభ్యులు, శ్రీ గౌరీ గీతా మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో యాగశాలకు తరలివచ్చి, యాగశాలలో శ్రీ లక్ష్మీనారాయణకు పూజలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

అకట్టుకున్న శ్రీ సీతారామాచార్యుల ప్రవచనాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని గవరపాలెంలో ఉన్న శ్రీ గౌరీ పంచాయతన దేవస్థాన ఆవరణలో ఆలయ పాలకవర్గం ప్రతిష్టకరంగా నిర్వహిస్తున్న కోటి తులసి పత్రి కోటి కుంకుమార్చన కార్యక్రమంలో భాగంగా బుధవారం రాత్రి ప్రముఖ వేద పండితులు తిరుమల తిరుపతి దేవస్థానం వ్యాఖ్యాత చోడవరం వాస్తవ్యులు శ్రీ సీతారామాచార్యులు చేసిన ఆధ్యాత్మిక ప్రవచనాలు భక్తులను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమానికి ముందు ఆలయ కమిటీ సీతారామచార్యులను ఆలయ సంప్రదాయం ప్రకారం శ్రీ గౌరీ పరమేశ్వరి ఆలయానికి ఘన స్వాగతం పలికి అమ్మవారికి పూజలు సమర్పించారు. సీతారామాచార్యులు శ్రీ గౌరీ పరమేశ్వరికి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సన్యాసినాయుడు బుద్ధ రమణాజి పాలకవర్గ సభ్యులు సీతారామాచార్యులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అర్చక ఎగ్జామినర్ బంకుపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ పడమటమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): గురువారం కశింకోట గ్రామంలో ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న శ్రీ పడమటమ్మ అమ్మవారి పండుగ సందర్భంగా మాజీ శాసనసభ్యులు అనకాపల్లి నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు.అనంతరం కశింకోట మండలమువిస్సన్న పేట గ్రామంలో అమ్మవారినీ బంతిపువ్వులో దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర, జిల్లా రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రమణ మూర్తి,ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు సిద్ధిరెడ్డి శ్రీనివాసరావు, ద్వారాపురెడ్డి పరమేశ్వర రావు, మాజీ వైస్ ఎంపీపీ వేగి గోపీకృష్ణ, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ బాబర్,అర్చన్ జిల్లా కార్యదర్శి పోలారపు త్రినాథ్, మండల తెలుగు యువత అధ్యక్షులు సిద్ధిరెడ్డి సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ చిదిరెడ్డి శ్రీనివాసరావు, వెంకట రమణ,కాంద్రేగుల సతీష్, వేగి వెంకటరావు, మళ్ళ లోపకృష్ణ, తాకాసి కృష్ణా, ఆదారి నరసింగ రావు,జిల్లా టి ఎన్ టి యు సి అధ్యక్షులు పిట్ల రాజు, రాళ్లపల్లి సంతోష్- క్రిను, కలగా శివానందం, చిన్నా, రెడ్డి త్రినాథ్, కొండల రావు, క్రిను తదతరులు పాల్గొన్నారు.

మేయర్‌కి 9వ వార్డు సమస్యలపై వినతిపత్రం అందజేసిన వార్డు సభ్యులు

అరిలోవ, (విశాఖ సమాచారమ్): జివీఎంసీ 9 వ వార్డు,సంజయ్ గాంధీ కాలనీ సమస్యలను సంజయ్ గాంధీ కాలనీ యూత్ సభ్యులు స్థానిక కార్పొరేటర్ కోరుకొండ వెంకటరత్న స్వాతి దాస్ తో కలిసి వినతి పత్రాన్ని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త విజయనిర్మల కు అందజేశారు. సామాజిక భవనం పక్కనున్న ఖాళీ స్థలంలో కొంతమంది వ్యక్తులు రాత్రి వేళల్లో మద్యం, గంజాయి వంటివి త్రాగుతూ అటువైపు వచ్చే వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని దీనికి సంబంధించి అక్కడ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, ఆ స్థలంలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని కోరారు. కొండవాలు ప్రాంతంలో వీధి దీపాలు వెలగడం లేదని బాగు చేయించాలని తెలిపారు. ఈ సమస్యల పై నగర మేయర్, సమన్వయకర్త స్పందించి త్వరలోనే ఈ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో సంజయ్ గాంధీ కాలనీ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

గిరిజన సదస్సులో పాల్గొన్న మాజీ మంత్రి బండారు

పరవాడ, (విశాఖ సమాచారమ్): తూర్పుగోదావరి జిల్లా రౌతులపూడి మండలం లో గిరిజన సదస్సు బహిరంగ సభలో బుధవారం మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి పాల్గొని అనంతరం వైసీపీ పార్టీ నుంచి టిడిపి లోకి వచ్చిన వారిని టిడిపి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

కార్పొరేటర్ చిన్నతల్లి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 84వ వార్డు సాలాపువానిపాలెం గ్రామంలో స్థానిక సీతారామ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్పొరేటర్ మాదంశెట్టి చినతల్లి నీలబాబు పర్యవేక్షణలో ఆర్కే హాస్పిటల్ వారి సౌజన్యంతో గ్రామములో పేదలకు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చినతల్లి నీలబాబు మాట్లాడుతూ ఆర్కె హాస్పిటల్ వారి సౌజన్యంతో ఫీజు లేకుండా వైద్య పరీక్షలు,రక్త పరీక్ష కు ఫీజు 30రూపాయలు ఈసీజికి 50 రూపాయలు మందులు పై10 రాయితీతో బిపి, షుగరు, జ్వరం, తలనొప్పి, ఇతరత్రా ఆరోగ్యసమస్యలు ఉన్నవారు చూపించుకున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ టి నాయుడుబాబు రామాలయం అధ్యక్షులు సాలాపు మోహన్, సాలాపు అప్పారావు సిహెచ్ వెంకటరమణ గల్లా వెంకట్రావు సాలాపు రామానాయుడు సాలాపు తాతారావు సాలాపు వెంకట్ అప్పారావు, దానబోయిన నీలకంఠరావు, మాదంశెట్టి గణేష్, కరణం కోటి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.. అనంతరం సాలాపు గ్రామ నివాసులైన ఎస్ జయలక్ష్మి అరుణశ్రీ ఆ గ్రామంలో జన్మించి డాక్టర్లు గా పట్టభద్రులై జనస్పందనైన గ్రామంలో పేదలకు సేవ చేయడానికి వచ్చిన వారిరువురిని కార్పొరేటర్ చిన్నతల్లి నీలబాబు సత్కరించి అభినందనలు తెలియజేశారు.

విప్రో కన్స్యూమర్ కేర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంతూర్ స్కాలర్‌షిప్ 2022-23 యొక్క 7వ ఎడిషన్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విప్రో కేర్స్‌తో కలిసి విప్రో కన్స్యూమర్ కేర్ తమ ఏడవ ఎడిషన్ సంతూర్ ఉమెన్స్ స్కాలర్‌షిప్ కార్యక్రమాన్ని కర్నాటక, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా రాష్ట్రాలలో ప్రారంభించింది. మొట్టమొదటిసారిగా ఈ స్కాలర్‌షిప్ ను చత్తీస్‌ఘడ్‌లో సైతం ప్రారంభించనున్నారు. ఉన్నత విద్యనభ్యసించాలనే కోరిక ఉన్నప్పటికీ ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన బాలికలకు తగిన మద్దతునందించడంలో భాగంగా ఈ స్కాలర్‌షిప్‌లను అందిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణా మరియు కర్నాటక రాష్ట్రాలలో 10వ తరగతి నుంచి 12 వ తరగతి వరకూ ప్రభుత్వ పాఠశాలలు/కాలేజిలలో విద్యనభ్యసించిన విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్‌లను అందుకోవడానికి అర్హులు. వీరు గుర్తించబడిన సంస్థ అందించే కోర్సులలో కనీసం మూడు సంవత్సరాల వ్యవధి కలిగిన డిగ్రీ కార్యక్రమంలో చేరి ఉండాలి.

ఈ కార్యక్రమం గురించి విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్, వైస్ ప్రెసిడెంట్ మార్కెటింగ్, శ్రీ ఎస్ ప్రసన్న రాజ్ మాట్లాడుతూ "ఈ సంవత్సరం మేము నాలుగు రాష్ట్రాల్లోనూ కలిపి 1800 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందించనున్నాము. మేము ఈసారి తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాలలో ఉన్న ఒక్కో రాష్ట్రానికి 300 స్కాలర్‌షిప్‌ల సంఖ్యను ఇప్పుడు రాష్ట్రానికి 500 స్కాలర్‌షిప్‌ల చొప్పున పెంచాము. మొట్టమొదటిసారిగా చత్తీస్‌ఘడ్‌లో ఈ సారి 300 స్కాలర్‌షిప్‌లను అందించబోతున్నాము.

ఘనంగా ప్రారంభమైన శ్రీ సత్య సాయి జయంతి వేడుకలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలో గవరపాలెం పరమేశ్వరి పార్కు సెంటర్ వద్దనున్నభగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి 97వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైకాపా అనకాపల్లి పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ పాల్గొని శ్రీ సత్య సాయి బాబా పథకాన్ని ఆవిష్కరించి శ్రీ సత్య సాయి బాబా జయంతి వేడుకలను ప్రారంభించారు. వారం రోజులపాటు శ్రీ సత్య సాయి వేడుకలు ఘనంగా నిర్వహింపబడతాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 81వ వార్డ్ కార్పొరేటర్ పీలా లక్ష్మి సౌజన్య రాంబాబు, 80 వార్డు ఇంచార్జ్ కొనతాల భాస్కర్, గౌరీ ఏఎసిఎస్ చైర్మన్ కాండ్రేగుల కృష్ణ అప్పారావు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ శిల్పరోత్తెట్ట బాబి, బిసెట్టి అప్పారావు, యల్లపు శ్రీనివాస్, విల్లూరి ప్రసాద్, కోటిపల్లి క్రిను , రేబాక ఇంద్ర కుమార్, ఆదారి రమకుమార్, కొణతాల పరదేశి నాయుడు, కర్రి వెంకట్రావు, మల్ల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్యను అభ్యసించాలి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): విద్యార్థులకు విలువలతో కూడిన విద్యనందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు తెలిపారు. బాలల హక్కులు వారోత్సవాలలో భాగంగా ఐ.ఆర్.పి.డబ్ల్యు.ఎ. సంస్థ స్థానిక లయన్స్ క్లబ్ సమావేశమందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి శాసనసభ్యులు అలజంగి జోగారావుతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ కేసలి అప్పారావు మాట్లాడుతూ 0 నుండి 18 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలు వారికి ఏమైనా సమస్యలు ఎదురైనా, వారి హక్కులకు భంగం కలిగినా కమిషన్ దృష్టికితీసుకురావాలన్నారు. విద్యార్థులకు కుటుంబ విలువలు కూడా తెలియజేయాలన్నారు. విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటుచేసుకొని చదవాలని తెలిపారు. చదువుపై దృష్టి పెట్టాలన్నారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, మత్తుపదార్థాలు, సెల్ ఫోన్ కు బానిసలు కావద్దన్నారు. బాలికలను మోసం చేసే కేసులు ఎక్కువగా వస్తున్నాయని, అపరిచితులతో పరిచయాలు, స్నేహాలు విపరీత పరిణామాలకు దారి తీస్తాయని హెచ్చరించారు. మన భవిష్యత్తును యుక్తవయస్సే నిర్ణయిస్తుందని, యిప్పుడు కష్టపడి చదివితే భవిష్యత్తు భాగుంటుందన్నారు. ప్రస్తుత పరిస్థితులలో పోటీతత్వం ఎక్కువని రైల్వే గ్యాంగ్ మెన్ ఉద్యోగానికి కూడా ఉన్నత చదువులు చదివినవారు కూడా చేయుటకు సిద్ధమవుతుండటం అందుకు నిదర్శనమన్నారు. తల్లి దండులు కూడా పిల్లలతో ఎక్కువసమయం గడిపాలన్నారు. వారితో మాట్లాడాలని, వారి నడవడికను పరిశీలిస్తూ ఉండాలన్నారు. బాలలకు రాజ్యాంగం కొన్ని హక్కులు కల్పించిందని వాటికి భంగం కలుకకుండా, వారి జీవితాలకు భరోసా యిచ్చే విధంగా చూడాలని పిలుపునిచ్చారు. శాసనసభ్యులు అలజంగి జోగారావు మాట్లాడుతూ ప్రపంచానికి మార్చే శక్తి చదువుకే ఉందని నెల్సన్ మండేలా తెలిపారని, విద్యార్థులు ఆత్మనూన్యతను వీడి ఎక్కడి నుండి వచ్చామనే భావనను వదలి కలువుపువ్వు వలె వికసించాలన్నారు. సమాజానికి ఆర్థికంగా, సామాజికంగా ముందుకు తీసుకువెళ్లే శక్తి యువతకే ఉందని, వ్యవస్థకి దిశ నిర్దేశం విద్యార్థులేనని తెలిపారు. విద్యకు ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యమిస్తున్నదని అందుకే ప్రతి బాలబాలికను బడికి పంపించే విధంగా ప్రోత్సహిస్తూ అమ్మఒడి పథకం, నిరంతరం నాణ్యమైన విద్యను అందించే విధంగా బై జూస్ యాప్, పౌష్టికాహారం అందిస్తూ జగనన్న గోరుముద్ద పథకం, విద్యార్థులలో కుల,మత,ఆర్థిక తారతమ్యం రాకుండా ఏకరూప దుస్తులు, జగనన్న కానుక పథకం, కార్పొరేట్ స్థాయిలో ప్రమాణాలు నెలకొల్పుటకు నాడు-నేడు పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు. విద్యార్థులకు లక్ష్యం ఉండాలని, దానిని చేరుటకు కష్టపడి ప్రణాళిక బద్ధంగా చదవాలని తెలిపారు.కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, ఆల్ ఇండియా సేరెంట్స్ కమిటీ సభ్యులు, ఐ. శ్రీనివాసరావు, ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు డైరెక్టరు జి.వరహాలు, బ్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకులు వి. సూర్యనారాయణ, జట్టు ట్రస్టీ డి. పాలినాయుడు, తదితరులు బాలల హక్కులు గూర్చి తెలియజేస్తూ ప్రసంగించారు. మహాత్మా జ్యోతిరావుపూలే పాఠశాల విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలు , బైబల్ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థి మువ్వల సాగర్ అల్లూరి సీతారామరాజు ఏకపాత్రాభినయనం ప్రదర్శించారు. కార్యక్రమంలో బాలల హక్కులపై పోస్టరును విడుదల చేసారు. కార్యక్రమంలో డిప్యూటీ డి.ఇ.ఒ. బాపూజి, ఎం.ఇ.ఒ. పి.వి.ప్రసాద్, ఇతర అధికారులు, అనధికారులు, బాలబాలికలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధం పై ప్రత్యేక దృష్టిసారించాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): మానవాళికి పెను ముప్పు పొంచివున్న ప్లాస్టిక్ సంచుల నిషేధానికి ప్రత్యేక దృష్టిసారించాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కోన శశిధర్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యతా భవన నిర్మాణాలు, జగనన్న భూ హక్కు సర్వే నిర్వహణ, జాతీయ ఉపాధి హామీ పనులు, జగనన్న స్వచ్ఛ సంకల్పం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో ఆయన గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నిబంధనల మేరకు ప్లాస్టిక్ నిషేధం పగడ్భందిగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి ప్లాస్టిక్ సంచుల వాడకం నిర్మూలించడం తోపాటు పరిసరాల పరిశుభ్రత కు ప్రాధాన్యతనివ్వాలని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో పూర్తి అవగాహన కల్పించాలన్నారు. మహిళా సంఘాలు ఆర్థికాభివృద్ధి చెంది సుస్థిరమైన ఆదాయం సాధించేలా తోడ్పాటును అందించాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో లభించే అటవీ ఉత్పత్తులు మహిళా సంఘాలు ద్వారా విక్రయించి ఆదాయ వనరులను పెంపొందించాలని అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతా భవన నిర్మాణాలు శత శాతం పనులు గ్రౌండింగ్ జరగాలన్నారు. జలజీవన్ మిషన్ పనులు వేగవంతం చేయాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా రెవెన్యూ అధికారి జల్లేపల్లి వెంకట రావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.కృష్ణా జి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.కిరణ్ కుమార్, జిల్లా సర్వే, భూ రికార్డుల శాఖ అధికారి ఆర్. రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనం-విజ్ఞాన భాండాగారం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పుస్తక పఠనం విద్యార్థులకు విజ్ఞాన భాండాగారమని జిల్లా విద్యాశాఖాధికారి డా.ఎస్.డి.వి.రమణ అన్నారు. గురువారం గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా స్థానిక డి.వి.ఎం. ప్రభుత్వ మున్సిపల్ స్కూల్ లో రాష్ట్ర గ్రంధాలయ సంఘం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ గ్రంధాలయాలలో పుస్తకాలు చదివి గొప్ప స్థాయికి వెళ్లాలని అన్నారు. పేదరికంలో పుట్టిన అబ్రహం లింకన్ కు ఎనిమిదో ఏటనే అరేబియన్ నైట్స్, వెబ్ డిక్షనరీ ఇచ్చి చదవమని చెప్పిందని, అలా చదవడం మొదలు పెట్టిన లింకన్ అమెరికా అధ్యక్షుడు అయ్యే వరకూ చదువని ఎక్కడా అపలేదన్నారు. మనలో ఆలోచన మొదలైతే పని పూర్తి అవుతుంది, పని చేసుకుంటే అలవాటు అవుతుంది, అలవాటే మన వ్యక్తిత్వం అవుతుందని అన్నారు. వ్యక్తిత్వం మన భవిష్యత్ నిర్ణయిస్తుందని వివరించారు. మనకు విద్య నేర్పిన గురువు ఎక్కడ కనబడిన నమస్కరించాలని, గురువు పట్ల శిష్యుడు ఎలా ఉండాలో వశిష్ఠుడు రాముడుకి నేర్పించాడని తెలిపారు. అలానే విద్యార్థులు ప్రతీ రోజు పాఠశాలకు వచ్చే ముందు తల్లిదండ్రులకు నమస్కరించి పాఠశాలకు వస్తే మంచిదన్నారు. అమ్మ చేతి వంట తింటే మనకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు రావని అన్నారు. విద్యార్థులు ప్రతీ రోజు పేపర్ చదవడం వలన మేధస్సు మెరుగు పడుతుందన్నారు. చదవడం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు విషయ పరిజ్ఞానం కూడా పెరుగుతుందన్నారు. చదవలేను అనే ఆలోచన మానేసి , పై స్థాయికి వెళ్ళాలి అనే లక్ష్యం పెట్టుకుని చదవాలని విద్యార్థులకు సూచించారు. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం పొందిన బెలగాం భీమేశ్వరరావు, నారంశెట్టి ఉమామహేశ్వర రావు స్ఫూర్తితో కేంద్ర స్థాయిలో పురస్కారాలు సాధించేలా కృషి చేయాలని తెలిపారు. పాకిస్థాన్ లో ఉండే మాలాలా అనే అమ్మాయి అందరూ చదవాలనే నినదించిందని, టెర్రరిస్టులు ఆమెని చంపాలని ప్రయత్నిస్తే, వారిని ఎదిరించి పోరాడిందని అన్నారు. ఆమె పట్టుదలకు, కృషికి ప్రపంచంలోనే అత్యుత్తమ నోబెల్ శాంతి బహుమతి వచ్చింది, విద్యార్థులు కూడా ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. పేదరికం చదువుకు అడ్డు కాదని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆత్మవిశ్వాసంతో చదువుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మనల్ని చదివిస్తున్నారని వారి నమ్మకాన్ని నిలబెట్టాలని తెలిపారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదవాలని, వాటిని చేరుకోవడానికి కష్టపడాలని అన్నారు. సెల్ ఫోన్ లపై దృష్టి తగ్గించి, పుస్తకాలపై దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లా గ్రంధాలయ సంఘం అధ్యక్షులు కె. శివ కేశవ రావు మాట్లాడుతూ గ్రంధాలయ ఉద్యమం 1944 నవంబర్ 14 మొట్టమొదట చెన్నై లో ఏర్పాటు చేశారని అన్నారు. ప్రజా గ్రంధాలయాలు ఏర్పాటు చేసుకుంటే విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. అబ్దుల్ కలాం చెప్పినట్టు కలలు కనండి వాటిని నెరవేర్చుకోడానికి కృషి చేయండి. ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితి కి చేరుకోవాలని సూచించారు. ఆడపిల్లలు ధైర్యం గా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం పొందిన బెలగాం భీమేశ్వరరావు, నారంశెట్టి ఉమామహేశ్వర రావులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎల్.రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందరావు, జిల్లా గ్రంధాలయ సంఘం కార్యదర్శి పొన్కాపు శ్రీనివాస రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సహాయ గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావును సస్పెండ్ చేయాలి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): సహాయ గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావు ను సస్పెండ్ చేయాలని గిరిజన సంక్షేమ సంఘం, గిరిజన నిరుద్యోగ సంఘం తరుపున కోరుతున్నం.సాలూరు మండలం కురుకుట్టి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కృష్ణా రావు పై గిరిజన బాలికలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసిన శ్రీనివాసరావు అధికారులకు తప్పుడు, తప్పుదోవ పట్టించే విధంగా నివేదిక అందజేసారు. అందువల్లే ఈరోజు కు ప్రధానోపాధ్యాయులు కృష్ణా రావు పై చర్యలు తీసుకోలేదు. ఇప్పుడు పార్వతీపురం ఆర్డీవో దర్యాప్తు నివేదిక ఆధారంగా ప్రధానోపాధ్యాయులు పై చర్యలకు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ సిఫార్సు చేసిన నేపథ్యంలో తన దర్యాప్తు నివేదిక ప్రధానోపాధ్యాయులకు అనుకూలంగా సహాయ గిరిజన సంక్షేమ శాఖ అధికారి చేసారని రుజువైంది. ఈనేపథ్యంలో గిరిజన బాలికల కు నష్టం చేసే విధంగా వ్యవహరించిన శ్రీనివాసరావు ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నం.గిరిజన బాలికలకు భరోసా, రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకున్న పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, ఐటీడీఏ పీఓ సి.విష్ణు చరణ్ ,ఆర్డీవో హేమలత లకు ధన్యవాదాలు తెలిపారు.

ఏనుగుల తరలింపు ఎప్పుడు ?

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఏనుగుల తరలింపు చర్యలు ఎప్పుడు చేపడతారని జనసేన పార్టీ నాయకులు జిల్లా ఫారెస్ట్ అధికారిని ప్రశ్నించారు . గురువారం పార్వతీపురం మన్యం జిల్లా జనసేన పార్టీ నాయకులు చందక అనిల్ కుమార్, వంగల దాలినాయుడు, రాజాన రాంబాబు, బంటు శిరీష, సిరిపరపు గౌరీ శంకర్, మానేపల్లి ప్రేమిన్ తదితరులు జిల్లా ఫారెస్ట్ అధికారిణి జిఏపి ప్రసూనను కలిసి ఏనుగుల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగున్నర ఏళ్లగా ఏనుగులు పార్వతీపురం మన్యం జిల్లాలోని కొమరాడ, పార్వతీపురం, కురుపాం, జిఎం వలస, గరుగుబిల్లి, సీతానగరం, బలిజిపేట తదితర మండలాల్లో సంచరిస్తూ ఇప్పటివరకు ఎనిమిది మందిని పొట్టను పెట్టుకున్నాయ న్నారు. అలాగే 30 పరకు పశువులను మట్టుపెట్టాయన్నారు. కోట్లాది రూపాయల ఆస్తులు, పంటలను ధ్వంసం చేస్తున్నాయన్నారు. ఇంకా భవిష్యత్తులో ఏనుగులు ఎంతమందిని పొట్టనపెట్టుకుంటాయో తెలియని పరిస్థితి అన్నారు. ఇంత జరుగుతున్న జిల్లా యంత్రాంగం కానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం అన్యాయం అన్నారు. ఏనుగులు తరలించేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలు గూర్చి ప్రజలకు తెలియజేయాలన్నారు. తక్షణమే ఏనుగులను తరలించే చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ఏనుగుల వలన నష్టపోయిన బాధిత కుటుంబాలకు పరిహారం తక్షణమే చెల్లించాలన్నారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఏనుగులు తరలింపు కై చర్యలు చేపట్టడం జరుగుతుందని మరో ఆరు నెలల్లో ఏనుగుల తరలింపు చర్యలు చేపడతామని తెలిపారు. నష్టపరిహారం ప్రభుత్వానికి తెలియజేశామని నిధులు మంజూరు అయిన చెల్లిస్తామన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు అమెకు వినతి పత్రాన్ని అందజేశారు.

విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో ఈనెల19న ప్రపంచ పురుషుల దినోత్సవం వేడుకలు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): ఈనెల19శనివారం నాడు పిఠాపురం ఉమర్ ఆలీషా త్రి విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠంలో ప్రపంచ పురుషుల దినోత్సవంతో పాటు వనసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు విశ్రాంత రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కే.పద్మనాభం తెలిపారు. గురువారం ఉదయం స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, ఈ కార్తిక వనసమారాధన కార్యక్రమంలో ప్రపంచ పురుషుల దినోత్సవ వేడుకలతో పాటు విశ్రాంత ఉద్యోగుల సంఘం నుండి వివిధ కళాకారులను, నంది అవార్డు గ్రహీతలు కొంతమందిని సన్మానించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు పాల్గొనని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పద్మనాభం మాట్లాడుతూ,1999లో వెస్టిండీస్ యూనివర్సిటీలో హిస్టరీ అధ్యాపకులు డాక్టర్ జెరోమ్స్ టి.యస్ చేత ఈ అంతర్జాతీయ పురుషుల దినోత్సవం స్థాపించబడింది అని తెలిపారు. విలువలు, సమాజంలో బాధ్యతతో కూడిన జీవితం మగపిల్లలు గడపడానికి, వారిని ప్రోత్సహించడానికి ఇది ఒక మార్గం అని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా 80 దేశాలలో ఈ వేడుకలు నిర్వహిస్తున్నారని పద్మనాభం తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి పి యస్ యస్ యన్ పి శాస్త్రి, కోశాధికారి యస్ ఇబ్రహీం పాల్గొన్నారు.



అయిదుగురు

రామారావు (44 యేళ్ళ కెరీరు - 300 సినిమాలు)

నాగేశ్వర్రావు (72 యేళ్ళ కెరీరు 255 సినిమాలు)

శోభన్ బాబు (37 యేళ్ళలో 230 సినిమాలు)

కృష్ణంరాజు (55 యేళ్ళు 190 సినిమాలు)

కృష్ణ (50 యేళ్ళు 350 సినిమాలు)

అయిదుగురూ కలిసి 200 యేళ్ళకు పైగా యాక్టివ్ క్యుములేటివ్ కెరీరు, 1325 సినిమాలు.. అంటే యారోజిన యేడాదికి ఆరు సినిమాలు.. అంటే రోజూ రెండు షివ్వులు పనిచేస్తే కానీ పూర్తికానంత పని..

వీళ్ళు ఎలెక్ట్రిక్ చేయని జాత్రా లేదు.. సాంఘికం, పౌరాణికం, జానపదం, డ్రామా, కామెడీ, రొమాన్సు, ఫ్యామిలీ, యాక్షన్, హారర్.. అన్నీ చేశారు.. తమ కెరీరు పీక్స్ లో ఉన్నప్పుడు కూడా ప్రయోగాలు చేయడానికి వెనుకాడలేదు..

ఒకవక్కన అభిమానులు పోస్టర్ల మీద భీకరమైన పేడ యుద్ధాలు చేస్కుంటూ ఉన్న సమయంలో మల్టీస్టారర్స్ చేశారు.. ఏ సీజీలూ లేని ఆర్గానిక్ ఫైట్లూ, డాన్సులూ చేశారు..

లేబొరేటరీ దగ్గర రిలీజుకి ముందు రోజులతరబడి జరిగే ప్రింటింగు ప్రొసెస్సులు, పందలకొద్దీ ప్రింట్లు, వేలకొద్దీ రీలు బాక్సులు, బస్తాలతో కలెక్షన్ల క్యాషు తీసుకొచ్చి బ్యాంకుల్లో గుట్టుగా పోసే డిస్ట్రిబ్యూటర్లు, రీలు బాక్సులు పట్టుకుని పరుగులు తీసే థియేటరు కుర్రాళ్ళు, టికెట్ కౌంటర్లదగ్గర చొక్కాలు చిరిగిపోయి మోచేతులు దొక్కుపోయేంతగా ముష్టియుద్ధాలు, హీరో ఎంట్రీలకు చిరిగిపోయే స్క్రీన్లు, ఈలల సౌండుకి పగిలిపోయే స్పీకర్లు, యాభై అడుగుల ఎత్తులో భారీ కటౌట్లు, పదిరూపాయల టికెటు పందకి అమ్ముడుపోయేంత బ్లాక్ ఫీవర్, శతదినోత్సవాలు, సిల్వర్ జూబిలీలు, యేడాదికి పైగా ఆడించిన ప్లాటినం జూబిలీలు, లక్షలకు పైగా అమ్ముడుపోయే ఆడియో క్యాసెట్లు, డైలాగు డ్రామాలు..

అన్నిటికన్నా ముఖ్యంగా తెలుగు భాషకున్న ప్రత్యేకమైన స్థానాన్ని పదిలంగా కాపాడారు.. జాతికి విపత్తు వొచ్చినప్పుడు అందరూ ఒక్కటై అందరినీ ఒక్కతాటిమీదికి తీసుకొచ్చి జోలెపట్టి విరాళాలు సేకరించారు.. ఉద్యమాలు చేశారు, రాజకీయాల్లో పాల్గొన్నారు, పదవులు చేపట్టారు, పద్మశ్రీలు సంపాదించుకున్నారు.

ఈ తరం వెళ్ళిపోయింది.. ఈ యేడాది కృష్ణంరాజు, కృష్ణ ఇద్దరూ వెళ్ళిపోవడంతో ఒక శకం ముగిసిపోయింది.

ఈరోజు తెలుగు సినీ అభిమాని ప్రతి ఒక్కరూ వీళ్ళందరికీ నివాళిగా ఒక్క కన్నీటిబొట్టు రాల్చాల్సిన సమయం అందరినీ గుర్తుతెచ్చుకుని గుండెల్లోని అభిమానాన్ని పెదాలమీదికి తెచ్చుకుని హాయిగా ఓ చిరునవ్వు నవ్వాల్సిన సమయం.

ఎంఎస్ఎంఈ పరిశ్రమలకు 2.38 కోట్ల రూపాయలు మంజూరు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): పరిశ్రమలకు సంబంధించి 30 దరఖాస్తులకు సంబంధించి వివిధ పరిశ్రమల ప్రోత్సాహాకాల కింద రూ. 2.38 కోట్లు మంజూరు చేయడం జరిగిందని కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా తెలిపారు. కాకినాడ కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా.. పరిశ్రమలు, ఎపిఐఐసి, గ్రౌండ్ వాటర్, ట్రాన్స్ పోర్టు, అగ్నిమాపక, పంచాయతీ, ఫ్యాక్టరీస్, ట్రాన్స్ కో, లీడ్ బ్యాంకు తదితర శాఖలతో కలిసి జిల్లాస్థాయి పరిశ్రమలు ఎగుమతులు ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. గత నెల జరిగిన సమావేశంలో తీర్మానించిన అంశాలకు సంబంధించి తీసుకున్న చర్యలపై కమిటీ తొలుత చర్చించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు ఏక గవాక్ష విధానంలో వచ్చిన 23 దరఖాస్తులలో 15 దరఖాస్తులను కమిటీ ఆమోదించడం జరిగిందన్నారు. ఇందులో 1 దరఖాస్తును తిరస్కరించగా 7దరఖాస్తులు వివిధ దశల్లో ఉన్నాయని కలెక్టరు తెలిపారు. అదేవిధంగా ఎంఎస్ఎంఈ లకు సంబంధించి 30 దరఖాస్తులు గాను 2.38 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టరు అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉన్న 59 పరిశ్రమలకుగాను ఇప్పటి వరకు 51 పరిశ్రమల్లో తనిఖీలు పూర్తి చేయడం జరిగిందని కలెక్టరు తెలిపారు. జిల్లాలో వివిధ పరిశ్రమల స్థాపనకు సంబంధించి ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుంచి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం టి.మురళి, ఏడీ కె.కృష్ణారావు, ఎపీఐఐసీ జేడ్ఎం బి.హరిధర్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జే.రంగలక్ష్మిదేవి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డి.రాధాకృష్ణ, ఎల్డీఎం సీహెచ్ఎస్వి.ప్రసాదు, పాల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ ఎన్. అశోక్, గ్రౌండ్ వాటర్, ఎలక్ట్రిసిటీ ఇంజనీరింగ్ అధికారులు, ఇండస్ట్రీస్ ప్రతినిధులు ఇతర అధికారులు హాజరయ్యారు.

రైతు సంతృప్తి అత్యంత ప్రధానం

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాకినాడ జిల్లాలో రైతు భరోసా కేంద్రాల ద్వారా ఖరీఫ్ ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు సమన్వయంతో కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా ఆదేశించారు. కాకినాడ కలెక్టరేట్ కోర్టుహాల్ నుంచి జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి ఆర్డీవోలు, డీఎల్డీవోలు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, వ్యవసాయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండలాల వారీగా ఆర్బీకేల స్థాయిలో జరుగుతున్న ధాన్యం సేకరణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న సిబ్బంది, గన్నీ బ్యాగులు, అన్లోడ్ విధానం, రవాణా, హమాలీలు తదితర అంశాలపై క్షేత్రస్థాయి అధికారులకు దిశానిర్దేశం చేశారు. రైతు సంతృప్తి ప్రధానమని.. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు, సిబ్బంది కృషిచేయాలని సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని.. ఒకవేళ క్షేత్రస్థాయిలో సాధ్యంకాకుంటే వెంటనే ఉన్నతాధికారులకు నివేదించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతు నుంచి ధాన్యం కొనుగోలులో ఎక్కడా జాప్యం లేకుండా చూడాలని పేర్కొన్నారు. సమావేశంలో పౌర సరఫరాల డీఎం డి.పుష్పమణి, డీఆర్డీఎ పీడీ కె.శ్రీరమణి, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమాజాన్ని మార్చగలిగే ఒకే ఒక్క ఆయుధం విద్య మాత్రమే

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): సమాజాన్ని మార్చాగలిగే ఆయుధం విద్యకు మాత్రమే ఉందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు ప్రతీ ఒక్క విద్యార్థి, విద్యార్థినులు కూడా తప్పక ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నతులుగా స్థిరపడాలని తెలిపి బాలల హక్కుల వారోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న, ఎమ్మెల్యే అలజంగి జోగారావు పార్వతీపురం అర్బన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న రాష్ట్ర బాలల హక్కుల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర బాలల హక్కుల - పరిరక్షణ అవగాహన సదస్సు కార్యక్రమం ఈరోజు ఉదయం పార్వతిపురం మన్యం జిల్లా కేంద్రంలో లైన్స్ క్లబ్ వేదిక వద్దన ఐఆర్పిడబ్ల్యూ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించగా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగినది. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులందరికీ కూడా బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రభుత్వం ఆదేశానుసారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న బాలల హక్కుల- పరిరక్షణ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా నేడు మన జిల్లా కేంద్రంలో వేల మంది విద్యార్థుల మధ్య సదస్సు నిర్వహించుకోవడం చాలా గొప్ప విషయమని ఎందుకంటే నేటి బాలలే రేపటి గొప్ప పౌరులుగా తీర్చబడబోతున్న సందర్భంగా వారికి హక్కులను కల్పిస్తూ వాటికి సమరక్షణగా ప్రభుత్వం తరపున చర్యలు తీసుకోవడమే కాకుండా సమాజంలో వారి హక్కులపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను చేపట్టడం కూడా జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్

జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం విద్యకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తూ గత్సరంలో ఇదివరకు ఎప్పుడూ చేయని విధంగా దేశంలోనే మొట్టమొదటిగా విద్యకు మించిన ఆయుధం మరొకటి లేదని, విద్య ఒక్కటే పేద బడుగు బలహీన వర్గాల జీవితాలను మార్చగలిగే శక్తి కలదని భావించి ప్రతి ఒక్క పేద విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదనే ఉత్తమ ఆశయంతో ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేసేందుకు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఇప్పటికే అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా విద్యను బలోపేతం చేసేందుకు అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, విద్యా కానుక మరియు నాడు - నేడు అనే పథకాల ద్వారా కోట్లాది రూపాయలు విద్యపై వెచ్చించి, విద్యా ప్రమాణాల పెంపొందించి, మౌలిక సదుపాయాలు కల్పించి నేడు దేశంలోనే విద్యా ప్రమాణాలు మెరుగు పడబడ్డ రాష్ట్రాలలో మన రాష్ట్రం 3వ స్థానాన్ని సాధించగలిగిందంటే దానికి ఈ ఫలితాలే గొప్ప నిదర్శనం అని తెలిపారు.నేటి మన రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు యాకరూప దుస్తులు అందజేసి బుక్స్, బ్యాగ్స్, షూస్, టై ఇలా సమస్తము సమకూర్చి విద్యార్థులు తల్లిదండ్రులకు ఏమాత్రం భారం పడకుండా వారి పూర్తి బాధ్యతను ప్రభుత్వమే తీసుకుని విద్యాభివృద్ధికి పూర్తి భరోసాను కల్పించడం జరుగుతుందని ఇదే కాకుండా అంగన్వాడి స్థాయి మొదలు పాఠశాల వరకు విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారం అందిస్తూ వారి మానసిక వికాసానికి, చైతన్యానికి పెద్దపీట వేస్తూ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించే వరకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలవడం జరుగుతుందని తెలిపారు. ఒకప్పుడు మాకు ఇలా ప్రభుత్వ పాఠశాలలో ఇన్ని సదుపాయాలు లేవని కనీసం యాకరూప దుస్తులు కూడా ధరించే భాగ్యం మాకు కలగలేదని ఆటువంటి నేడు మన ప్రభుత్వంలో ప్రతి ఒక్కరు చదువుకునే విధంగా ప్రభుత్వం ప్రోత్సహించడం జరుగుతుందని కాబట్టి విద్యార్థిని, విద్యార్థులు అందరూ కూడా ఈ అవకాశాన్ని చక్కగా సద్వినియోగం చేసుకొని మీరు ఒక ఉన్నత ఆసియాలను ఏర్పరచుకొని వాటిని సాధించేందుకు ఆహారాభ్రులు కష్టపడి తల్లిదండ్రులకు ఆశయాలను అదేవిధంగా ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చే వారిగా తీర్చబడతారని ఆశిస్తూ అందరికీ కూడా మరొకసారి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ చైర్పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్మన్ కేతలి అప్పారావు, ఐసిడిఎస్ సిడిపిఓ జి వరహాలు, ఏఈఓ పి వి ప్రసాద్, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, ఇతర పెద్దలు, అధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు, ఐఆర్పిడబ్ల్యూ సభ్యులు ప్రకాష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ కార్తీక మహాపురాణం

(నిత్య పారాయణ గ్రంథము)

ఇరువది అయిదవరోజు పారాయణము

ఏకోన వింశత్యధ్యాయః

పృథువు అడుగుతున్నాడు: 'నారదా! నీచే అత్యద్భుతంగా చెప్పబడిన తులసీ మహాత్మ్యాన్ని విని ధన్యుడనైనాను. అదే విధంగా - కార్తీక వ్రతాచరణా ఫలితాలను కూడా ఎంతో చక్కగా చెప్పావు. అయితే, గతంలో ఈ వ్రతం ఎవరెవరి చేత ఎలా ఆచరించబడిందో కూడా విస్తరంగా తెలియజేయి' అని కోరగానే, నారదుడిలా వినిపించసాగాడు.

ధర్మదత్తోపాఖ్యానము

చాలా కాలం పూర్వం సహ్య పర్వతభూమిని - కరవీరమనే ఊరుండేది. ఆ

ఊళ్లో ధర్మవేత్త, నిరంతర హరి పూజాసక్తుడు, నిత్య ద్వాదశాక్షరీ జపవ్రతుడు అతిథి

సేవాపరాయణుడుయైన ధర్మదత్తుడనే బ్రాహ్మణుడు వుండేవాడు. ఒకానొక కార్తిక మాసంలో ఆ విప్రుడు విష్ణుజాగరణ చేయదలచిన వాడై తెల్లవారు ఝామునే లేచి పూజోపకరణాలు సమకూర్చుకుని విష్ణ్వాలయానికి బయలుదేరాడు. ఆ దారిలో పంకలకు తిరిగి ఘోర దంష్ట్రలూ, పాటిస్తూన్న నాలుకా, ఎర్రచిక్కట్లు, దళసరిపాట పెదాలూ, మాంసరహితమయిన శరీరమూ గలదీ, పందివలె ఘుర్ఘుస్సున్నదీ అయిన ఒక దిగంబర రాక్షసి తారసపడింది. దానిని చూసి భీతి చెందిన ఆ బ్రాహ్మణుడు హరిస్మరణతో తుల సీభరితమైన జలతాడనం చేయడం వలన, ఆ నీళ్లు సోకగానే దాని పాపాలన్నీ పటాపంచలై పోతాయి. తద్వారా ఏర్పడిన జ్ఞానం వలన 'కలహ' అనబడే ఆ రాక్షసి ఆ

బ్రాహ్మణునకు సాష్టాంగంగా ప్రణమిల్లి - తన పూర్వ జన్మ కర్మ విపాకాన్నిలా విన్నవించసాగింది. 'కలహ' చెబుతోంది - పుణ్యమూర్తివైన ఓ బ్రాహ్మణుడా! పూర్వములో నేను సౌరాష్ట్ర దేశమందలి భిక్షుడనే బ్రాహ్మణుని భార్యను. అప్పుడు మిక్కిలి కఠినురాలివై వుంటూ కలహ అనే పేరుతో పిలువబడే దానిని. నేనేనాడూ నా భర్త ఆజ్ఞలను పాటించి ఎరుగను. ఆయన హితవును ఆలకించేదానిని గాను. నేనలా కలహకారివై అహంకారిని వుండటం వలన కొన్నాళ్లకు, నాభుని మనసు విరిగి మారుమనువాడాలనే కోరికతో వుండేవాడు. ఆయనను నేను సుఖ పెట్టలేకపోయినా, మారు మనువు చేసుకోవాలనే ఆయన కోరికను గుర్తించి, భరించలేక విషం తాగి చనిపోయాను.

యమదూతలు నన్ను తీసుకు వెళ్లి యముడి ముందు నిలబెట్టారు. యముడు చిత్రగుప్తుడిని

చూసి, 'చిత్రగుప్తా! దీని కర్మకాండలను తెలియజేయి. శుభమైనా, అశుభమైనా సరే, కర్మఫలాన్ని అనుభవించవలసినదే'నన్నాడు. అందు మీదట చిత్రగుప్తుడు, ఓ ధర్మరాజా! ఇది ఒక మంచి పని కూడా చేయలేదు. తాను షడ్రసోపేతంగా భోజనం చేసిన తరువాత కూడా, భర్తకు అన్నము పెట్టేది కాదు. అందువల్ల మేక జన్మమెత్తి బాధిష్టయగు గాక! నిత్యమూ భర్తతో కలహించి అతని మనసుకు బాధ కలిగించినందుకు గాను పురుగై పుట్టుగాక! వండిన వంటను తానొక్కతే తినిన పాపానికిగాను పిల్లిగా పుట్టి తన పిల్లలను తనే తినుగాక! భర్తుద్వేషిణియై ఆత్మహత్య చేసుకున్నందు వలన అత్యంత నిందితమైన ప్రేత శరీరాన్ని పొందుగాక! ఇది ప్రేతరూపమును పొంది కొన్నాళ్లు నిర్జల స్థానంలో వుండి, అనంతరం, సత్కార్యముల నాచరించుగాక!' అని తీర్మానించాడు.

అది మొదలుగా ఓ ధర్మదత్తా! నేను అయిదువందల సంవత్సరాల పాటు ఈ ప్రేత శరీరం ధరించి ఆకలి దప్పులతో అల్లాడుతూ అలనాటి నా పాపాలకై దుఃఖిస్తున్నాను. అనంతరం కృష్ణా, సరస్వతి సంగమ స్థానమైన దక్షిణ దేశానికి రాగా - అక్కడి శివగణాలు నన్ను తరిమికొట్టగా ఇలా వచ్చాను. పరమ పావనమైన తులసి జలాలతో నీవు తాడించడం వలన ఈపాటి పూర్వస్మృతి కలిగింది. పుణ్య తేజస్వినైన నీ దర్శనం లభించింది. కాబట్టి కళంకరహితుడవైన భూసురుడా! ఈ ప్రేత శరీరం నుంచీ, దీని తదుపరి ఎత్తవలసిన యోనులలోని జన్మ త్రయాన్నుంచీ, నా కెలా ముక్తి లభిస్తుందో చెప్పి రక్షించు - అని ప్రాధేయపడింది. కలహ చెప్పినదంతా విని కలతపడిన మనస్సు గలవాడైన ఆ విప్రుడు సుదీర్ఘ సమయం యోచించి, యోచించి దుఃఖభార హృదయుడై ఇలా చెప్పసాగాడు.

వింశత్యధ్యాయము

ధర్మదత్తుడు చెబుతున్నాడు: 'ఓ కలహ! తీర్థాలూ, దానాలు వ్రతాలూ చేయడం వలన పాపాలు నశించిపోతాయి. కాని నీ ప్రేత శరీరం వలన వాటిని ఆచరించేందుకు నీకు అధికారం లేదు. అదీగాక మూడు యోనులలో మూడు జన్మలలో అనుభవించ వలసిన కర్మపరిపాకం స్వల్ప పుణ్యాలతో తీరదు. అందువలన నేను పుట్టి బుద్ధెరిగిన నాటి నుండి ఆచరిస్తూ వున్న కార్తీక వ్రత పుణ్యంలో సగభాగాన్ని నీకు ధారపోస్తాను. తద్వారా నీవు తరించి ముక్తిని పొందు.' ఈ విధంగా చెప్పి ద్వాదశాక్షరీ మంత్రయుక్తంగా తులసీతోయాలతో ఆమెనభి షేకించి, కార్తీక వ్రత పుణ్యాన్ని ధారపోశాడు. ఉత్తరక్షణంలోనే కలహ-ప్రేత శరీరాన్ని విడిచి, దివ్యరూపిణియై, అగ్నిశిఖవలె లక్ష్మీకళతో ప్రకాశించింది. అమితానందంతో ఆమె ధర్మదత్తునికి కృతజ్ఞతలు చెప్పుకుంటూ వుండగానే, విష్ణుస్వరూపులైన పార్షదులు ఆకాశం నుంచి విమానంతో సహ వచ్చారు. వారిలోని పుణ్యశీల, సుశీల అనే ద్వారపాలకుల చేత కలహ విమానమందాసీనగా, చేయబడి అప్సరోగణాల చేత సేవించబడసాగింది. ఆ విమానాన్ని చూస్తూనే అందులోని విష్ణుగణాలకు సాష్టాంగదణ్డాలు ధర్మదత్తుడు. సుశీల పుణ్యశీలులిద్దరూ అతనిని లేవదీసి, సంతసం కలిగించే విధంగా ఇలా చెప్పసాగారు.

'ఓ విష్ణుభక్తా! దీనుల యందు దయాబుద్ధి గలవాడవూ, ధర్మవిదుడవూ, విష్ణుభక్తుడవూ, అయిన నీవు అత్యంత యోగ్యుడవు. లోకోత్తరమైన కార్తీక వ్రత పుణ్యాన్ని ఒక దీనురాలి కోసం త్యాగం చేయడం వలన - నీ నూరు జన్మలలోని పాపాలు యావత్తూ సర్వనాశనమై పోయాయి. ఈమె పూర్వ సంచితమంతా నీచే చేయించబడిన స్నానఫలం వలన తొలగిపోయింది. విష్ణుజాగరణ ఫలంగా విమానం తేబడింది. నీవామెకు అర్పించిన దీపదాన పుణ్యం వలన తేజోరూపాన్ని తులసీ పూజాదుల వలన విష్ణు సాన్నిధ్యాన్ని ఆమె పొందబోతోంది. ఓ పవిత్ర చరిత్రుడా ! మానవులకు మాధవ సేవ వలన కలుగని మనోవాంఛిత మంటూ యేదీ లేదు. విష్ణుధ్యాన తత్పరుడవైన నీవు ఇద్దరు భార్యలతోనూ కలసి అనేక వేల సంవత్సరాలపాటు విష్ణు సాన్నిధ్యంలో వినోదించగలవు.

ధర్మదత్తునికి విష్ణుదూతల వరం

విష్ణుదూతలు చెబుతున్నారు: ఓ ధర్మదత్తుడా! వైకుంఠంలో నీ పుణ్యఫలాను భవానంతరం తిరిగి భూలోకంలోని సూర్యవంశంలో దశరథుడనే మహారాజుగా పుడతావు. నీ భార్యలిద్దరూ ఆ జన్మలో కూడా నీకు భార్యలవుతారు. ఇప్పుడు నీచే పుణ్యాభిషిక్తమైన ఈ 'కలహ' యే నీకా జన్మలో మూడవ భార్యగా పరిణమిస్తుంది. దివ్యకార్యార్థయై భూమిని అవతరించనున్న విష్ణువు ఆ పుట్టుకలో నీ కుమారుడుగా జన్మిస్తాడు. ఓ ధాత్రీ సురవ రేణ్యా! విష్ణువునకు అత్యంత ప్రీతికరమైన ఈ కార్తీక వ్రతంతో సమానమయిన యజ్ఞయాగాదులుగాని, దానతీర్థాలుగాని లేవని తెలుసుకో. అంతటి మహోత్కృష్టమైనదీ, నీచే ఆచరించబడినదీయైన ఈ కార్తీక వ్రతంలోని కేవలం సగభాగపు పుణ్యానికే ఈ స్త్రీ విష్ణులోకాన్ని పొందుతూ వుంది. ఆమెను ఉద్ధరించాలనే నీ సంకల్పం నెరవేరింది గనుక, నీవు దిగులుడుగవయ్యా అన్నారు విష్ణుదూతలు.

పందొమ్మిది, ఇరువది - అధ్యాయములు

ఇరువది అయిదవ (బహుళ దశమి) రోజు

పారాయణము సమాప్తము

చెప్పులు లేకుండా నడిస్తే.. ఎన్ని లాభాలో తెలుసా..?

ఇంటి నుంటి కాలు బయటకు పెడితే చాలు.. వెంటనే చెప్పులు తొడిగేస్తాం. కాళ్లకు దుమ్ము, దూళి అంటుకుని పాడవుతాయేమోనన్న భయం. పిల్లలు అడుకోవడానికి వెళ్తే చెప్పులు లేకుండా పంపించం. కొండైతే.. ఇంట్లో కూడా చెప్పులు వేసుకుంటూ ఉంటారు. మన లైఫ్‌లో చెప్పులు కూడా ఓ భాగమయిపోయాయి. కానీ, మన పెద్దవాళ్లు పొలంలో చేసినా, ఏదైనా పనులకు బయటకు వెళ్లినా.. చెప్పులకు అంత ఇంపార్టెన్స్ ఇచ్చేవాళ్లు కాదు. వాళ్లు ఏ హెల్త్ ప్రాబ్లమ్ లేకుండా ఎన్నో ఏళ్లు హ్యాపీగా జీవించేవాళ్లు. రోజులో కొంచెం సేపైనా చెప్పులు లేకుండా నడిస్తే అనేక ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ ఉదయం 20 నిమిషాల పాటు ఉట్టి కాళ్లతో నడిస్తే మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

మన పాదాల్లో 72 వేల నరాల కొసలు ఉంటాయి. ఎక్కువ సేపు మా వాడడం వల్ల సున్నితమైన ఈ నరాలు మందగిస్తాయి. రోజంతా బూట్లు వేసుకుని ఉండటం శరీరంలోని సహజ బయోమెకానిక్స్‌కు వ్యతిరేకంగా పని చేస్తుంది. బాడీ మొత్తంలో ఉండే ఎముకల్లో 25 శాతం పాదాలతో సంబంధాన్ని కలిగి ఉంటాయి. మా వాటిని సహజంగా కదలకుండా అడ్డుకుంటాయి. దీని వల్ల మోకాళ్లు, నడుము నొప్పి వంటి సమస్యలు వేధిస్తాయి.

నిద్రలేమి దూరం అవుతుంది.. ఈ మధ్యకాలంలో నిద్రలేమి పెద్ద సమస్యగా మారింది. ఈ సమస్యకు చెక్ పెట్టాలంటే.. చెప్పులు లేకుండా నడవండి. ఉత్తి కాళ్లతో నడిస్తే బాడీ రిలాక్స్ అవుతుంది. దీంతో త్వరగా నిద్రపడుతుంది. చెప్పులు లేకుండా నడిస్తే ఇమ్యూనిటీ కూడా పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

కండరాలు స్ట్రాంగ్ అవుతాయి.. ఉత్తి కాళ్లతో నడిస్తే.. కాళ్ల కండరాలు స్ట్రాంగ్ అవుతాయి. పాదాలు, కాళ్లు , కండరాలు దృఢంగా పనిచేయాలంటే చెప్పుల్లేకుండా నడవాలి. ఎక్కువగా మా వేసుకుంటే.. పాదాల కండరాల మధ్య ఉండే న్యూరల్ లింక్ దెబ్బతింటుంది. కండరాలు సరిగా పనిచేయకపోతే లిగ్మెంట్స్ మీద, ఎముకల మీద ఒత్తిడి ఎక్కువగా పడుతుంది.

కీళ్ల నొప్పులు దూరం అవుతాయి.. చెప్పుల్లేకుండా నడిస్తే.. కీళ్ల నొప్పులు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. అరికాళ్లలోని ఇంద్రియ నాడి చివర్లు భూమిని గుర్తించి, ఎంత జాగ్రత్తగా నడవాలన్నదానిపై శరీరానికి సూచనలు ఇస్తాయి. . అప్పటిదాకా ఉపయోగించని కండరాలను మేల్కొలిపి, పాదాలకు రక్షణనిస్తూ జరిగేలా చేస్తాయి. ఇది నిటారుగా నిలబడేలాగా సాయపడతాయి.

కంటికి మంచిది.. ఉత్తి కాళ్లతో నడిస్తే.. కంటి ఆరోగ్యానికి మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. చెప్పులు లేకుండా నడిస్తే.. కంటి సమస్యలు నుంచి రక్షణ లభిస్తుంది. మీరు ప్రతిరోజు కొంతసేపైనా చెప్పులు లేకుండా నడటం అలవాటు చేసుకోండి. చెప్పులు లేకుండా నడిచేటప్పుడు... ప్రకృతిని ఆస్వాదిస్తూ నడవాలి. ఇలా చేస్తే ఒత్తిడి కూడా తగ్గుతుంది. పార్క్‌లో గడ్డి మీద ఉత్తి కాళ్లతో నడిస్తే ఇంకా మంచిది.

విటమిన్ బి3 లోపంతో ఏం జరుగుతుంది?

వృద్ధాప్యం కనిపించడం ఇష్టంలేక దీనికోసం అన్ని ప్రయత్నాలు చేయడం మానవ సహజం. విటమిన్ బి3 దాని అందుబాటులో ఉన్న మూలకాలను తీసుకుంటే, వృద్ధాప్యం కారణంగా శరీరంలో వచ్చే మార్పులు ఆలస్యంగా కనిపిస్తాయి. మధుమేహం వంటి వయస్సు సంబంధిత వ్యాధులు కూడా వ్యక్తిని త్వరగా తమ వృత్తంలోకి తీసుకెళ్లవని ప్రజలకు ఇది శుభవార్త. విటమిన్ బి3, నియాసిన్ అని కూడా పిలుస్తారు. కొన్ని ఆహారాలలో సహజంగా కనిపించే నీటిలో కరిగే బి విటమిన్. ఆహారం, సప్లిమెంట్లలో నియాసిన్ రెండు అత్యంత సాధారణ రూపాలు నికోటినిక్ యాసిడ్ నికోటినామైడ్. శరీరం ట్రిప్టోఫాన్-అమైనో ఆమ్లం-నికోటినామైడ్‌గా కూడా మార్చగలదు. నియాసిన్ నీటిలో కరిగేది, కాబట్టి శరీరానికి అవసరం లేని అదనపు మొత్తం మూత్రం ద్వారా విసర్జించబడుతుంది. నియాసిన్ శరీరంలో కోఎంజైమ్‌గా పనిచేస్తుంది, వివిధ ప్రతిచర్యల కోసం 400 కంటే ఎక్కువ ఎంజైమ్‌లు దానిపై ఆధారపడి ఉంటాయి. విటమిన్ బి3 లోపం వల్ల మతిమరుపు, అలసట, డిప్రెషన్, డెర్మటైటిస్, డిమెన్షియా మొదలైనవాటికి కూడా కారణం కావచ్చు. నియాసిన్ పోషకాలను శక్తిగా మార్చడానికి, కొలెస్ట్రాల్, కొవ్వును నిర్మించడానికి, DNA నిర్మించడానికి, మరమ్మత్తు చేయడానికి, యాంటీ-ఆక్సిడెంట్ ప్రభావాలను చూపడానికి సహాయపడుతుంది.

1. బీట్రూట్: బీట్‌రూట్‌లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి కాబట్టి ఇది కాలేయానికి మంచిదని భావిస్తారు. బీట్‌రూట్ నియాసిన్ ఉత్తమ శాఖాహార మూలంగా కూడా పరిగణించబడుతుంది. 100 గ్రాముల బీట్‌రూట్‌లో 0.334mg నియాసిన్ కనుగొనబడింది. బీట్‌రూట్ తీసుకోవడం వల్ల విటమిన్ బి 3 లోపాన్ని తీర్చడం ప్రయోజనకరంగా ఉంటుంది. దీని కోసం మీరు దీన్ని మీ ఆహారంలో జ్యూస్, సలాడ్, రైతా రూపంలో చేర్చుకోవాలి.

2. గుడ్డు: గుడ్డు విటమిన్ బి3 మంచి మూలం. ఇందులో ప్రొటీన్లు మాత్రమే కాకుండా ఇతర మినరల్స్ కూడా ఉంటాయి. గుడ్లలో కూడా నియాసిన్ ఉంటుంది. విటమిన్ బి3 రోజువారీ అవసరాలలో 7% ఒక గుడ్డు నుండి పొందవచ్చు. విటమిన్ బి3 లోపాన్ని పూర్తి చేయడానికి గుడ్డు తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది. దీని కోసం మీరు ఉదయం అల్పాహారంలో గుడ్డు తినవచ్చు.

3. అజ్వైన్ (క్యారమ్ సీడ్స్): అజ్వైన్ ప్రయోజనాలు పిత్తాశయ రాళ్లను నివారించడానికి.. నయం చేయడానికి ప్రసిద్ధి చెందాయి. విటమిన్ బి3 అధికంగా ఉండటం వల్ల దీని వినియోగం ప్రయోజనకరంగా ఉంటుంది. కేవలం ఒక కప్పు పచ్చి సెలెరీ 34mcg విటమిన్ బిని అందిస్తుంది, ఇది మన శరీరానికి అవసరమైన 2%. మీరు అజ్వైన్‌ను ఆహారంలో, సూప్‌లో, టీలో మొదలైన వాటిలో కూరగాయగా ఉపయోగించవచ్చు.

నిద్ర పట్టక ఇబ్బంది పడుతున్నారా?

యోగా అనేది మిమ్మల్ని శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంచే సాధనం. యోగాతో అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయి. రోజూ యోగా సాధన చేయడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తొలగిపోతాయి. అలాగే మంచి జీవనశైలి అలవడుతుంది. దీర్ఘకాలిక రోగాలూ కంట్రోల్ అవుతాయి. క్రమం తప్పకుండా చేసే సాధన మీ జీవితాన్ని మెరుగ్గా మార్చుతుంది.

వివిధ కారణాల వల్ల రాత్రుళ్లు సరిగ్గా నిద్ర పట్టని వారు యోగా సాధన చేయడం వల్ల మంచి నిద్రను పొందుతారు. యోగా చేసిన వారిలో 55% మందికి పైగా మంచి నిద్రను పొందుతున్నట్లు జాతీయ సర్వేలో తేలింది. 85% మంది యోగా ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుందని చెప్పారు.

ఈ యోగాసనాలు మీకు మంచి నిద్రను అందిస్తాయి. 1. బాలసనం బాలసనం అనేది మీ శరీరాన్ని ఎప్పుడైనా విశ్రాంతి తీసుకోవడానికి సహాయపడే సులభమైన యోగా భంగిమలలో ఒకటి. బాలాసనం వెన్నునొప్పికి కూడా మంచిది. ఈ భంగిమను చేయడం వల్ల మంచి నిద్ర పడుతుంది. దానితో పాటు, పొత్తికడుపు కండరాలకు మంచి మసాజ్ కూడా ఇస్తుంది. ఈ భంగిమలో ఉన్న శక్తి మొత్తం విడుదల అవుతుంది. మీరు విశ్రాంతి తీసుకోవడానికి, వేగంగా నిద్రపోవడానికి సహాయపడుతుంది. బాలసనం ఎలా చేయాలి? మీ మడమల మీద కూర్చొని, నెమ్మదిగా టేబుల్ పోజ్‌కి వెళ్లండి. ఊపిరి పదులుతూ తుంటిని మడమల వరకు తగ్గించండి. మీ మోకాళ్లను కలిపి ఉంచేటప్పుడు మీ నుదిటిని నేలపై ఉంచండి. అరచేతులతో మీ చేతులను నేలపై ఉంచండి. నెమ్మదిగా మరియు లోతుగా ఊపిరి పీలుస్తూ, తొడలకు వ్యతిరేకంగా బొడ్డును నొక్కండి. 4-12 ఉచ్ఛ్వాస నిచ్ఛ్వాసల వరకు అలాగే ఉండండి. మీ అరచేతులను భుజాల కింద ఉంచి, నెమ్మదిగా శ్వాస పీల్చుకుని కూర్చున్న స్థితికి వచ్చి విశ్రాంతి తీసుకోండి.

2. సేతుబంధాసన సేతుబంధాసన నిద్రలేమికి అద్భుతమైన నివారణ. ఇది అలసట, ఆందోళన, నిద్రలేమిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ భంగిమ ఛాతీ, మెడ, వెన్నెముక మరియు తుంటికి మంచి సాగతీతను ఇస్తుంది. అలాగే, ఒత్తిడి, నిరాశ యొక్క తేలికపాటి లక్షణాలను తగ్గిస్తుంది. సేతుబంధాసనం ఎలా చేయాలి? మీ పాదాలను కొద్దిగా దూరంగా ఉంచి చేతులు పైకి చాచి పడుకోండి. తుంటిని పైకి లేపండి. వీలైనంత ఎత్తుకు తీసుకురండి. మీ ఛాతీ మీ చర్మంలోకి వచ్చేలా మిమ్మల్ని మీరు పైకి ఎత్తండి. మీకు వీలైనంత సేపు అదే భంగిమలో ఉండండి. మీ వెనుకభాగాన్ని కిందకు తీసుకురండి. సాధారణ స్థితికి తిరిగి రావడం ద్వారా భంగిమను విడుదల చేయండి.

3. బద్ధకోనాసన బద్ధకోనాసన భంగిమ అనేది ధ్యాన ఆసనం. ఇది శరీరానికి విశ్రాంతినిస్తుంది. మనస్సులో ప్రశాంతతను కలిగిస్తుంది. అందువల్ల, ఇది మీ నిద్రలేమిని నయం చేయడంలో సహాయపడుతుంది. సీతాకోకచిలుక భంగిమను ఎలా ప్రదర్శించాలి? మీ కాళ్లను సమాంతరంగా ఉంచండి. మీ కాళ్లను ఒక్కొక్కటిగా లోపలికి తీసుకురండి. మీ పాదాల అరికాళ్లు రెండూ కలిసేలా ఉంచండి. మీ చేతులు మీకు దూరంగా వేళ్లతో మీ వెనుక ఉంటాయి. మీ అరచేతులలోకి కాళ్లను పట్టుకోండి. ఊపిరి పీల్చుకోండి. మీ లోపలి తొడ కండరాలను సడలించండి. కనీసం 10 శ్వాసల కోసం పట్టుకోండి. చేతులను ముందుకు తీసుకురావడం ద్వారా మరియు నెమ్మదిగా కాళ్లను చాచడం ద్వారా విడుదల చేయండి.

4. ఉత్తానాసన మీ పాదాల తుంటి వెడల్పుతో నిలబడండి. లోతుగా పీల్చుకోండి. ఊపిరి పీల్చుకోండి. మీ వెన్నెముకను పొడిగించడానికి మీ మొండెం ముందుకు మరియు మీ కాళ్ళపైకి విస్తరించండి. మీ మోచేతులపై పట్టుకోండి లేదా మీ చేతులు మీ షిన్స్ లేదా నేలపై విశ్రాంతి తీసుకోండి. నేలపైకి చేరుకోవడానికి ఒత్తిడి చేయవద్దు-ఉద్దేశం పరిపూర్ణ ఆకృతిని సాధించడం కాదు, కానీ వెన్నెముకను పొడిగించడం మరియు మీ మెడ మరియు భుజాలను విశ్రాంతి తీసుకోవడం. ఈ ఫార్వర్డ్ బెండ్ మీ మెడ టెన్షన్‌ను సడలించడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. మీ చేతులు నేలపైకి చేరుకోవడం కష్టంగా ఉంటే లేదా మీ వెనుకభాగం అసౌకర్యంగా ఉంటే, మరింత మద్దతును అందించడానికి ప్రతి చేతి కింద బ్లాక్‌లను ఉంచండి. మీ ముక్కు ద్వారా నెమ్మదిగా మరియు సాఫీగా శ్వాస తీసుకోండి.

5. సలభాసన మిమ్మల్ని మీరు క్రిందికి దించుకుని, మీ బొడ్డుపై పడుకుని, మీ పాదాలతో తుంటి-దూరం వేరుగా ఉంచండి. మీరు అదనపు కుషనింగ్ కావాలనుకుంటే, మీ తుంటికి దిగువన మడతపెట్టిన దుప్పటిని ఉంచండి. మీ చేతులను మీ వెనుకకు పట్టుకోండి లేదా మీకు గట్టి భుజాలు ఉంటే, మీ మోచేతులను వంచి, మీ చేతులను మీ చెవుల వైపుకు ఎత్తండి. ఊపిరి పీల్చుకోండి మరియు మీ పాదాల పైభాగాన్ని నేలపైకి నొక్కండి. మీరు మీ ఛాతీ మరియు చేతులను లోకస్ట్ పోజ్‌లోకి ఎత్తేటప్పుడు పీల్చుకోండి. ముందుకు మరియు కొద్దిగా క్రిందికి చూడు. 1 నిమిషం పాటు అదే భంగిమలో ఉండండి.

అల్లం ఇలా ఉంటే నకిలీదే

నకిలీ అల్లాన్ని ఎలా గుర్తించాలో తెలుసుకోవడం చాలా ముఖ్యం. నిజమైన, నకిలీ అల్లం మధ్య తేడాని కనుక్కునేందుకు కొన్ని టిప్స్ ఉన్నాయి.

పొట్టు.. అల్లం పై పొట్టు నీట్‌గా ఉంటే దానిని అనుమానించాల్సిందే. ఎందుకంటే నకిలీ అల్లంని క్లీన్ చేసేందుకు కొన్ని రకాల యాసిడ్స్ ఉపయోగించవచ్చు. అది దానిపై మురికి పోతుంది. కాబట్టి. దానిని అనుమానించాల్సిందే.

దళసరి పొట్టు.. అల్లం చర్మంపై తొక్క సన్నగా ఉంటుంది. గోటితో గుచ్చి వాసన చూసినప్పుడు ఘాటుగా ఉంటుంది. నకిలీ అల్లం పై పొట్టు దళసరిగా ఉంటుంది. దీనిని గిచ్చడం కాస్త కష్టమే.

ఘాటు వాసన.. చివరగా, అల్లం వాసన చూడండి.. ముందుగా చెప్పినట్లుగా అల్లం ఘాటైన వాసనని కలిగి ఉంటుంది. అయితే, నకిలీ అల్లం ఎలాంటి వాసన ఉండదు. కొండ ప్రాంతాల్లో ఎక్కువగా పెరిగే చెట్టు వేర్లని జనాలు అమ్ముతున్నారు. వీటికి ఎలాంటి వాసన ఉండదు. నిజమైన అల్లంలా ఆరోగ్య ప్రయోజనాలు ఉండవు.

విరిస్తే.. మీరు అల్లాన్ని విరిచినప్పుడు దాని నుంచి పీచులా సన్నని దారాలు వస్తాయి. అది నిజానికి ఫైబర్. కానీ, నకిలీ అల్లంలో ఇవి ఉండవు.

ఇలా నకిలీ అల్లాన్ని ఈజీగా గుర్తించొచ్చు. అదే విధంగా, అల్లంని మన ఆహారంలో చేర్చుకోవడం చాలా ముఖ్యం. ఇందులోని ప్రత్యేక గుణాలు మనల్ని ఫీజన్‌లో వచ్చే అనేక ఆరోగ్య సమస్యల నుంచి కాపాడతాయి. కాబట్టి అల్లం ఆరోగ్య ప్రదాయని అంటారు. కేవలం ఇక్కడే కాదు. విదేశీయులు సైతం అల్లాన్ని విరివిగా వాడతారు. ఇందులోని గొప్ప గుణాలు మనలో ఇమ్యూనిటీని పెంచేలా చేస్తుంది. దగ్గు, జలుబుతో బాధపడేవారు అల్లంతో టీ చేసుకుని తాగడం వల్ల ఆ సమస్య నుంచి ఉపశమనం పొందుతారు. గొంతు సమస్యల్ని దూరం చేయడంలో అల్లం బాగా పని చేస్తుంది. అంతేకాదు.. అల్లాన్ని రెగ్యులర్‌గా తింటే జీర్ణ సంబంధ సమస్యలు కూడా దూరమవుతాయి. గట్ హెల్త్ బాపుతుంది. అందుకే దీనిని వాడడం చాలా మంచిది. ముఖ్యంగా చలికాలంలో జలుబుగా అనిపించినప్పుడు ఓ చిన్న అల్లం ముక్కని చప్పరిస్తుంటే ఆ సమస్య దూరమవ్వడం ఖాయం.

చూశారుగా, అల్లంతో ఉపయోగాలు.. అలానే చిట్కాలు. టిప్స్‌తో నకిలీ అల్లాన్ని ఈజీగా కనుక్కోవచ్చు.

రోజూ డ్రైఫ్రూట్స్ ఎలా తినాలి

చలికాలంలో రోగ నిరోధక శక్తి పడిపోతుంటుంది. ఫలితంగా వివిధ రకాల అనారోగ్య సమస్యలు వెంటాడుతాయి. ఈ సమస్యల్నించి గట్టెక్కేందుకు రోజూ డ్రైఫ్రూట్స్ తప్పకుండా తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలున్నాయి.

డ్రై ఫ్రూట్స్ అనేవి పోషకాలలో నిండి ఉంటాయి. చలికాలంలో చాలా మంచిది. డ్రైఫ్రూట్స్‌ను పెరుగు, ఓట్స్, దలియా, స్మూదీల్లో నానబెట్టి ఉదయం పరగడుపు తీసుకుంటే మంచి ఫలితాలుంటాయి. డ్రైఫ్రూట్స్ పరగడుపున తీసుకుంటేనే మంచి ఫలితాలుంటాయి. దీనివల్ల బాడీ ఆరోజంతా ఎనర్జెటిక్‌గా ఉంటారు. ఆ లాభాలేంటో మనం తెలుసుకుందాం..

ఉదయం పరగడుపున డ్రైఫ్రూట్స్: ప్రతి రోజూ ఉదయం పరగడుపున బాదం తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. మస్తిష్కం వేగవంతమౌతుంది. ఇందులో ప్రోటీన్లు, కాల్షియం, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఉండే విటమిన్ ఇ చర్మానికి చాలా మంచిది. అందుకే ప్రతిరోజూ పరగడుపున బాదాం తినడం అలవాటు చేసుకోండి.

పిస్తా: చాలామందికి రోజూ ఉదయం లేవగానే ఆకలేస్తుంటుంది. దీనికి పిస్తా మంచి పరిష్కారం. ఉదయం తినడం వల్ల ఆకలి తీరడమే కాకుండా రోజంతా కడుపు నిండకుండా ఉంటుంది. ఇందులో పోలిక్ యాసిడ్, విటమిన్ ఇ, ఐరన్ ఉన్నాయి. డయాబెటిస్, కొలెస్ట్రాల్, స్థూలకాయం సమస్యలకు దారితీస్తుంది.

కిస్‌మిస్ పండ్లు : చాలామంది ఉదయం లేవగానే రాత్రి నానబెట్టిన కిస్‌మిస్ పండ్లు తింటే ఆరోగ్యానికి చాలా లాభాదాయకం. పరగడుపున తీసుకుంటే చాలా రకాల అనారోగ్య సమస్యల్ని దూరం చేసుకోవచ్చు.

చెవులను ఇలా మసాజ్ చేశారంటే ఒత్తిడి పోవడంతో పాటు ఇంకా ఎన్నో లాభాలు

ఈ మధ్యకాలంలో ఒత్తిడి అనే పదం చాలా తరచుగా వినిపిస్తోంది. చాలా మంది ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఆ ఒత్తిడి నుండి బయట పడేందుకు చాలా రకాలుగా ప్రవర్తిస్తుంటారు. మారుతున్న జీవనశైలి వల్ల ఒత్తిడి అనేది సర్వసాధారణం అయిపోయింది.

మీకు ఒత్తిడిగా అనిపిస్తుంటే చెవి మసాజ్ చేయించుకోవాలని అంటున్నారు. చెవిలోని పాయింట్లు శరీరం మొత్తాన్ని కనెక్ట్ చేసి ఉంటాయి. ఆయా పాయింట్లను మసాజ్ చేయడం వల్ల ఒత్తిడి తగ్గడంతో పాటు చాలా రకాల ప్రయోజనాలు ఉంటాయి. ఒక పద్ధతి ప్రకారం చెవిని మసాజ్ చేయడం వల్ల శరీరంలోని చాలా ప్రాంతాలపై ప్రభావం పడుతుంది.

ఇయర్ రిఫ్లెక్సాలజీ లేదా ఆరిక్యులోథెరపీ అని కూడా పిలువబడే చెవి మసాజ్ చెవిపై కొన్ని ఒత్తిడి పాయింట్లను ప్రేరేపించడం ద్వారా ఒత్తిడిని తగ్గించవచ్చు. ఇది మాత్రమే కాదు, చెవి మసాజ్ ఛాతీ, పొత్తికడుపు, వీపు, పాదాల ప్రాంతాల్లోని ఇతర శారీరక సంకేతాలు, అనారోగ్యాలు, రోగలక్షణ రుగ్మతలకు కూడా సహాయపడుతుంది.

కండరాల నొప్పిని తగ్గిస్తుంది కండరాల నొప్పి వల్ల కలిగే అసౌకర్యాన్ని తగ్గించడానికి చెవి మసాజ్

గొప్ప మార్గం అని అధ్యయనాలు కనుగొన్నాయి. చెవి లోబ్‌లను సున్నితంగా లాగడం, రుద్దడం వల్ల ఎండార్ఫిన్‌ల విడుదలకు దారితీసే నరాల చివరలను ప్రేరేపిస్తుంది. ఎండార్ఫిన్, మంచి అనుభూతిని కలిగించే హార్మోన్ నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. చెవి మసాజ్ రక్త ప్రసరణను పెంచడంలో కూడా సహాయపడుతుంది.

తలనొప్పి, మైగ్రేన్ల నుండి ఉపశమనం తలనొప్పి, మైగ్రేన్ కోసం వివిధ రకాల నొప్పి నివారణ మందులు అందుబాటులో ఉన్నప్పటికీ, వాటిని తరచుగా తీసుకోకపోవడమే మంచిది. మీకు తలనొప్పి వచ్చినప్పుడు, చెవి మసాజ్ ప్రయత్నించండి. అదనపు ప్రయోజనాల కోసం మసాజ్‌ను పూర్తి చేయడానికి మీరు పుదీనా టీని కూడా తీసుకోవచ్చు.

ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది ఒత్తిడితో కూడిన పరిస్థితుల్లో చెవి మసాజ్ సహాయపడుతుంది. మీకు ఒత్తిడిగా అనిపించినప్పుడు చెవిలోని పాయింట్లను మసాజ్ చేస్తే ఉపశమనం లభిస్తుంది. చెవి ఎగువన లోతుగా ఉన్న ప్రాంతంలోని ఎత్తుగా ఉండే ప్రాంతంలో మసాజ్ చేయడం ద్వారా ఒత్తిడి నుండి బయటపడవచ్చు.

బరువు తగ్గడానికి సాయం చేస్తుంది ఆరోగ్యకరమైన ఆహారం, క్రమంతప్పని వ్యాయామం వల్ల బరువు తగ్గుతారు. మంచి జీవనశైలి అలవాట్లతో మంచి శరీర బరువును మెయింటైన్ చేయవచ్చు. అయితే చెవిలోని వివిధ పాయింట్ల వద్ద మసాజ్ చేయడం వల్ల త్వరగా బరువు తగ్గడానికి సహాయపడుతుందని పలు పరిశోధనల్లో తేలింది.

నిద్రలేమితో పోరాడటానికి సహాయపడుతుంది సుఖంగా నిద్రపోవాలంటే మనసు ప్రశాంతంగా ఉండాలి. చెవి మసాజ్ శరీరంపై ఆ విశ్రాంతి ప్రభావాన్ని కలిగి ఉంటుంది. ఈ రాత్రి పడుకునే ముందు చెవి మసాజ్‌ని ప్రయత్నించండి.

23న పట్టభద్రుల నియోజకవర్గ ముసాయిదా ఓటర్ల జాబితా

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఈనెల 23 తేదీన పట్టభద్రుల నియోజకవర్గ ముసాయిదా ఓటర్ల జాబితా పబ్లిష్ చేయడం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 44 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిలో అనకాపల్లి డివిజన్లో 24 నర్సీపట్నం డివిజన్లో 20 ఏర్పాటు చేశామన్నారు. వీటిపై ఏమైనా సూచనలు సలహాలు తెలియజేయమని అడిగారు. ఈ సమావేశంలో జుత్తా రమణ (కాంగ్రెస్), గంటా శ్రీరామ్ (సిపిఐ ఎం), వి రమేష్ (బిజెపి), వై ఎన్ భట్రం (సిపిఐ), బొలిశెట్టి శ్రీనివాసరావు (తెదేపా), ఎన్ ఎస్ ఎ రామచంద్రరావు (టిఎస్పీ) ఎన్నికల సూపర్ అంబే డెంట్ రవి పాల్గొన్నారు.

"పర్యావరణ పరిరక్షణ - ప్లాస్టిక్ వినియోగ నిర్మూలన' అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జెఎన్‌టియుకె ప్రాంగణంలోని సెనేట్ హాలు నందు చైతన్యం ఆర్గనైజేషన్ మరియు సిరి నేచురల్స్ ఛారిటబుల్ ట్రస్టుల సంయుక్త ఆధ్వర్యంలో "పర్యావరణ పరిరక్షణ - ప్లాస్టిక్ వినియోగ నిర్మూలన' అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జెఎన్‌టియుకె ఉపకులపతి ప్రొ.జివిఆర్. ప్రసాదరాజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన గావించి సదస్సును ప్రారంభించారు. చైతన్యం ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ కదలి సత్యమూర్తి కార్యక్రమానికి అధ్యక్షత వహించి స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు గారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ప్రతీ ఒక్కరు పర్యావరణంపై అవగాహన పెంపొందించుకుని అధిక సంఖ్యలో మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ రహిత సమాజ రూపకల్పనకు తమ వంతు కృషి చేయాలన్నారు.

జెఎన్‌టియుకె డిఎసి ప్రొ.కెవిఎస్జి.మురళీకృష్ణ పర్యావరణ సంరక్షణ, ప్లాస్టిక్ నిర్మూలనలపై ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో సంగమాస్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ డా.ఎస్.మురుగేశన్, జనరల్ సెక్రటరీ సునీష్ ఎస్.దేవన్, ప్రముఖ నటుడు ఎస్.అజయ్ రత్నం, సివిఎఆర్‌డి మహిళా విభాగం మాజీ చైర్‌పర్సన్ అకుల జయలక్ష్మి, చైతన్యం ఆర్గనైజేషన్ సెక్రటరీ కె.శ్రీనివాస్. జాయింట్ సెక్రటరీ కె.జగదీశ్వరి, సిరి నేచురల్స్ ఛారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ ఎస్.కరుణాకరరావు, సెక్రటరీ కె.కిషోర్, ట్రెజరర్ డి.నాగలక్ష్మి, సభ్యులు ఐ.శ్రీను, వి.ఎం.వి.ఆర్.స్వామి, కె.అపురూప కుమార్, రంగరాయ మెడికల్ కాలేజీ మరియు ఐడియల్ కాలేజీలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామిమండల ఉత్సవంలో ముత్యాల వెంకటేశ్వరరావు దంపతులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయం లోనున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రముఖ పారిశ్రామికవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు సూర్య కుమారి దంపతులు మండల పూజను ఘనంగా నిర్వహించారు. వారి కుమారులు రాజేష్ సతీష్ అయ్యప్ప స్వామి సన్నిధిలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొని విగ్నేశ్వర పూజ ,పుణ్యా వచనం ,రక్షా స్తోత్రధారణ ,పరిషత్ ప్రాయశ్చిత్తం, కృత త్రయం ,మండపారాధన, నవ కల సలపనం, స్వామికి పంచామృతాలతో అభిషేకం, సుబ్రహ్మణ్యేశ్వర పాశుపత రుద్ర హోమం, చందనముతో అభిషేకం తదితర కార్యక్రమాలతో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ పాలకవర్గ సభ్యులు అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు

భార్యను చంపి.. డెడ్‌బాడీపై పూల దండలు పెట్టి

గుంటూరు: తెనాలిలో దారుణం జరిగింది. కట్టుకున్న భార్యే.. భార్య పాలిట కాలయముడయ్యాడు. ఏడడుగుల బంధాన్ని ఒక్క కత్తిపోటుతో తెంపేశాడు ఓ భర్త. వివరాల్లోకి వెళ్తే... గాంధీనగర్‌కు చెందిన వివాహిత స్వాతి... బ్యూటీ పార్లర్ నడిపిస్తోంది. భర్త కోటేశ్వరరావుతో స్వాతికి ఆర్థిక పరమైన సమస్యలు తలెత్తాయి. ఈ విషయంలో కొద్దిరోజులుగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. బ్యూటీపార్లర్‌లో స్వాతి పనిచేస్తుండగా అక్కడికి వచ్చిన కోటేశ్వరరావు.. ఆమెతో ఘర్షణ పడి అత్యంత కిరాతకంగా పీకకోసి హతమార్చాడు.

స్వాతిని చంపేముందు కోటేశ్వరరావు పూల దండలు వెంట తెచ్చుకున్నాడు. స్వాతి ప్రాణాలు విడవగానే.. ఆ పూలదండలు డెడ్‌బాడీపై పెట్టి పోలీసుల ఎదుట లొంగిపోయాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మరో ప్రయోగానికి ఇస్రో సన్నద్ధం

నెల్లూరు: మరో ప్రయోగానికి ఇస్రో సన్నద్ధమైంది. శ్రీహరికోటలోని అంతరిక్ష పరిశోధన కేంద్రం నుంచి మొట్టమొదటి ప్రైవేటు రాకెట్ ప్రయోగానికి సర్వం సిద్ధమైంది. స్కైరూట్ అంతరిక్ష పరిశోధన సంస్థకి చెందిన రాకెట్‌ను రేపు(శుక్రవారం) ఇస్రో ప్రయోగించనుంది. షార్‌లోని సౌండింగ్ రాకెట్ కాంప్లెక్స్ నుంచి ఈ ప్రయోగం జరగనుంది. ఈ రాకెట్‌కి 'విక్రమ్ ఎస్'గా శాస్త్రవేత్తలు నామకరణం చేశారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

టెండరు ప్రకటన నెం. WAT-TRD-08-22-23, తేదీ. 11.11.2022

పని పేరు మరియు ప్రదేశం: వాల్తేరు డివిజన్ విజయనగరం వద్ద ట్రాక్షన్ సబ్ స్టేషన్ యొక్క ప్రతిపాదించిన ఎర్త్లీ ఆడిట్ స్టడీ.

టెండరు విలువ: ₹ 6,50,000/-, బయానా: ₹ 13,000/-, టెండరు డాక్యుమెంట్ ఫీజు: ₹ 2,360/-, పూర్తి చేయు కాలం: 30 రోజులు.

టెండరు మూసివేసే తేదీ మరియు సమయం: 05.12.2022రు 1500 గంటలకు

పై ఇ-టెండరును పంపుండించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్సైట్ నందు లభ్యమైయి.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (TRD) వాల్తేరు

PR-708/N/22-23

ఈస్ట్ కోస్ట్ రైల్వే

టెండరు ప్రకటన నెం. WAT-TRS-OT-13-2022-23

పని పేరు మరియు ప్రదేశం: ఎలక్ట్రిక్ లోకోషెడ్, విశాఖపట్నం వద్ద ఇనీ ఇయరలం (లోకల్, వెలువల & టాక్సీక్యాబ్స్ డ్రైయరేజీ & క్యూబ్ వాష్‌లో స్ట్రీలింగ్) సమగ్రంగా పరిశుభ్రపరచుట మరియు చెత్తను సేకరించుట మరియు GVMC రంపింగ్ యార్డుకు తీసుకువెళ్ళి పారబోయుటకు 2 సంవత్సరాల కాలం నిర్వర్తించుట.

టెండరు విలువ: ₹ 46,08,239/-, బయానా: ₹ 92,200/-, టెండరు ఫీరం ఖరీదు: ₹ 8,540/-, పని పూర్తి చేయు కాలం: 2 సంవత్సరములు.

టెండరు మూసివేసే తేదీ మరియు సమయం: 05.12.2022రు 1500 గంటలకు

పూర్తి వివరములు & టెండరు డాక్యుమెంట్లు లభించు వెబ్సైట్: http://www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (TRS), విశాఖపట్నం

PR-705/N/22-23

తిమ్మాపురం గ్రామంలో పీఎంజి వై గృహాలు, మరుగుదొడ్లు, డ్రైనేజీలు మంజూరు చేయండి

పాడేరు/తిమ్మాపురం, (విశాఖ సమాచారమ్): అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం అడ్డతీగల మండలం ,తిమ్మాపురం గ్రామంలో గురువారం బీజేపీ ఎస్సి మోర్చా బస్తీ సంపర్క అభియాన్ కార్యక్రమం అంబెద్కర్ సెంటర్ లో ఏభై సమావేశంలో గ్రామస్తులు కు కేంద్ర ప్రభుత్వ పథకాలు తో కూడిన కరపత్రాలు ఇచ్చి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి స్వప్న కుమారి మాట్లాడుతూ కేంద్రం ఇస్తున్న గరీబ్ కళ్యాణ్ యోజన లియుం సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఉచిత విద్యుత్తు ,అంగన్వాడీ కేంద్రంలో ఇస్తున్న ప్రతీ రూపాయలు కేంద్రం నుంచి ఇస్తున్నారు అని ,ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి మోర్చా జిల్లా ఇంచార్జ్ మాట్లాడుతూ తిమ్మాపురం గ్రామస్తులు ఎస్సి సామాజిక వర్గానికి చెందిన వారికి కనీస సదుపాయాలు కల్పించాలని దశాబ్దాలుగా జీవిస్తున్న ఎస్సి లకి గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ఎస్సి మాదిగల కు రంపచోడవరం నియోజకవర్గ పరిధిలోని 30 వేల ఎస్సి మాదిగలకు బ్రిటిష్ ప్రభుత్వం ఇళ్కడ నివసిస్తున్న మాదిగలకు సేటిల్ మెంట్ భూమి పట్టాలు కలిగిన వారికి కనీస అవసరాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ వారి ద్వారా సమన్వయం పరిష్కరించాలని రవికుమార్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి యామగిరి అర్జున్, గ్రామస్తులు సురేష్ కండెల్లి, యువకులు తదితరులు పాల్గొన్నారు.

హత్య కాబడిన విద్యార్థి నవీన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

పాడేరు, (విశాఖ సమాచారమ్): ఈరోజు ఏబీవీపీ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతూ హత్య కాబడిన పాంగి నవీన్ కుటుంబనికి న్యాయం జరగాలని పాడేరు జిల్లా ఆసుపత్రిలో మరియు నెంబర్. వన్ పాఠశాలలో విద్యార్థి బంధువులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది

ఈ సందర్భంగా ఏబీవీపీ గిరిజన విద్యార్థుల విభాగం రాష్ట్ర కన్వీనర్ అంగనైని ఆనంద్ మాట్లాడుతూ నిన్న అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో సినిమాహాల్ వెనుకాల పాడేరు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న పాంగి నవీన్ హత్య కాబడిన విషయం తెలిసిందే అయితే నిన్న సంఘటన జరిగిన సంఘటన స్థలానికి గాని పాఠశాలకు గాని విద్యా శాఖ అధికారులు స్పందించి రావక పోవడం దారుమని, అన్నారు ఇప్పటి వరకు అనేక ఆశ్రమ పాఠశాలలో ఇటువంటి సంఘటనలు జరిగి విద్యార్థులు మరణిస్తున్న ప్రభుత్వం గాని ఉన్నత అధికారులు గాని పాఠశాలలో పరవేక్షించి చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విపలమైందని అన్నారు అలాగే విద్యార్థి పాంగి నవీన్ కుటుంబనికి అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని, అలాగే విద్యార్థి హత్య చేసిన వారిని విదారణ జరిపి నిందితుడిని కఠినంగా శిక్షించాలని అంగనైని ఆనంద్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గెమ్మెలి కళ్యాణ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అల్లంగి మహేష్ బాబు, హుకుంపేట మండల కన్వీనర్ సీసా సత్తిబాబు, ఏబీవీపీ నాయకులు కిముడు నారాయణ, పాంగి కృష్ణ పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

పార్వతీపురం/ బలిజిపేట, (విశాఖ సమాచారమ్): ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథ రావు ఆదేశించారు. బలిజిపేట మండలం బలిజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి పెద్దింపేట గ్రామంలో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టరు వైద్య సేవలను, బలిజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను గురువారం రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం జిల్లా సమన్వయ అధికారి డా.ధవళ భాస్కరరావుతో కలిసి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తనిఖీ చేశారు. పెద్దింపేట గ్రామంలో వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో గర్భిణీలు, బాలింతలు, దీర్ఘకాలిక రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో సంక్రమిత, అసంక్రమిత వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. బి.పి, సుగర్ వంటి వ్యాధులకు జీవన శైలిలో మార్పులు ప్రధాన కారణమని వాటిపై చైతన్యపరచాలని ఆయన చెప్పారు. గర్భిణీలు, బాలింతలకు పౌష్టిక ఆహారం అందుతున్న తీరును పరిశీలించారు. ఐరన్ ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లు, కాల్షియం టాబ్లెట్లు అందించాలని, అన్ని ఆరోగ్య పద్ధతులను తెలియజేయాలని ఆయన స్పష్టం చేశారు. పి.హెచ్.సిని సందర్శించిన డి.ఎం.హెచ్.ఓ సిబ్బంది హాజరు, మందుల అందుబాటు, ఆసుపత్రి రికార్డులు పరిశీలించారు. వార్డులు, లెబరేటరీ నిర్వహణ పరిశీలించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై వైద్యాధికారిని అడిగి తెలుసుకొన్నారు.అంగన్ వాడీకేంద్రాన్ని సందర్శించి చిన్నారుల ఆరోగ్య పరిస్థితులను రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం జిల్లా సమన్వయ అధికారి డా.ధవళ భాస్కరరావు తనిఖీ చేశారు. చిన్నారుల ఆరోగ్య అంశాల పట్ల శ్రద్ధ వహించాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వం సూచించిన మెనూ ఆధారంగా ఆహార పదార్థాలు చిన్నారులకు అందించాలని అంగన్వాడీ కార్యకర్తకు తెలిపారు. బరువు, పొడవు నిర్ణీత కాలంలో రిజిష్టర్ లో నమోదు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డా. మహిపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నాయకులు శేషగిరిరావుపై హత్యాయత్నం

కాకినాడ, (విశాఖ సమాచారమ్): తుని హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మాజీ వైస్మన్, పార్టీ సీనియర్ నాయకులు పోల్నాటి శేషగిరిరావుని గుర్తు తెలియని దుండగులు గొడ్డలితో దాడి చేసి హత్య ప్రయత్నం చేయగా గాయపడ్డ శేషగిరిరావు గారిని మెరుగైన వైద్యం నిమిత్తం అపోలో హాస్పటల్ కి తరలించగా అపోలో అనుపత్రికి చేరుకున్న టీడీపి పొలిట్యూరో సభ్యులు శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు గారు, నిమ్మకాయల చినరాజప్ప, మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు, పార్లమెంట్ అధ్యక్షుడు జ్యోతుల నవీన్, శాసనమండలి సభ్యులు చిక్కాల రామచంద్రరావు.

కొబ్బరి మొక్కలు నాటి గ్రామ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడండి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతుల శ్రేయస్సు కోసం హార్టికల్చర్ విభాగం ద్వారా కొబ్బరి మొక్కలు ఉచితంగా పంపిణీ కార్యక్రమం చేపట్టినదని అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి వి సత్యవతి తెలిపారు. కొబ్బరి మొక్కల సంరక్షణ బాధ్యత కూడా ప్రభుత్వం తీసుకుంటుంది.ఈ అవకాశాన్ని మరింత విరివిగా వివిధ శాఖల సమన్వయంతో రైతు సోదరులు వినియోగించుకోవాలని అదేవిధంగా గ్రామ సర్పంచులు తమ తమ పంచాయతీలో గల చెరువులు దగ్గర, కాలువగట్ల పైన, వివిధ ప్రభుత్వ కార్యాలయాల ఖాళీ స్థలాలలో ఫలవంతమైన మొక్కలు నాటించి గ్రామ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని ఎంపీ డాక్టర్ సత్యవతమ్మ పిలుపునిచ్చారు.

ప్రజా పంపిణీ రేషన్ కానటం, అమ్ముటం నేరం

పాడేరు, (విశాఖ సమాచారమ్): ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిన రేషన్ బియ్యం, ఇతర అహార పదార్థాలు కొనుగోలు అమ్మకాలు చట్ట రీత్యా నేరమని, అటువంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్. శివ ప్రసాద్ హెచ్చరించారు. గురువారం జిల్లా పౌర సరఫరాల అధికారి ఉప తహసిల్దార్ బి. ప్రశాంత్ కుమార్ తో కలసి పాడేరు మండలం గుత్తులపుట్టు సంతను సందర్శించారు. సంతలో వి.మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామానికి చెందిన కిరణ్ కుమార్ అనే వ్యక్తి ఆరు ప్లాస్టిక్ బాగ్స్ లో 275 కేజల పిడిఎస్ రైస్ కొనుగోలు చేసినట్లు గుర్తించి బియ్యం, ఎలెక్ట్రానిక్ తూనిక యంత్రం సీజ్ చేయటం జరుగిందని, ఆ వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదు చేయటం జరుగుతుందని డిఎస్ఓ వివరించారు.

హెచ్‌పీసీఎల్ జిబిఎంసి ఆస్తి పన్ను బకాయిలు చెల్లింపు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): హెచ్ పి సి ఎల్ సంస్థ చెల్లించవలసిన ఆస్తి పన్ను కోటి రూపాయల చెక్కును అందజేసినట్లు జిబిఎంసి కమిషనర్ పి రాజా బాబు వెల్లడించారు. ఆ సంస్థ ప్రతినిధులు బుధవారం జిబిఎంసి కమిషనర్ కు అందజేశారు. హెచ్ పి సి ఎల్ సంస్థ 42 అస్సెస్మెంట్ ల ఆస్తి పన్ను ఎరియర్స్ బకాయి ఉన్న కారణంగా కోటి రూపాయలు చెల్లించారు. అనంతరం జిబిఎంసి కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలు ఆస్తి పన్నుల బకాయిలను జిబిఎంసికి చెల్లించి నగారాభివృద్ధికి సహకరించవలసినదిగా కమిషనర్ కోరారు.

టెక్స్‌టైల్స్ పవర్ లూమ్స్ యూనిట్ లను ప్రారంభించిన డిప్యూటీ సీఎం

చోడవరం, (విశాఖ సమాచారమ్): చీడికాడ మండలం శిరిజం గ్రామ శివారు ఎల్ ఎన్ పురంలో స్వాతి టెక్స్ టైల్స్ పవర్ లూమ్స్, జయశ్రీ టెక్స్ టైల్స్ పవర్ లూమ్స్ యూనిట్ లనుడిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు గురువారం ప్రారంభించారు. అనకాపల్లి ఎంపీ సత్యవతి. సేవ సంస్థ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎం ఎస్ ఎం ఈ సహకారంతో ఏర్పాటు చేసిన సూక్ష్మ స్థాయి పరిశ్రమ ను 36 లక్షలు రూపాయలతో రెండు యూనిట్ లను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు ఉపాధి కల్పనకు తోడ్పడుతుందని ఎంపి అన్నారు. పారిశ్రామికంగా చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు మారుగుల నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతానికి సహాయ సహకారాలు అందిస్తానని డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎం ఈ ప్రతినిధి నదియ, స్థానిక ప్రజా ప్రతినిధులు ఎమ్మార్వో తదితరుల పాల్గొన్నారు.

రెయిన్బో ఆసుపత్రిలో వరల్డ్ ప్రీమెచ్యూర్ డే వేడుకలు

అరిలోవ, (విశాఖ సమాచారమ్): అరిలోవ హెల్త్ సిటీ లో ఉన్న రెయిన్బో హాస్పిటల్ లో వరల్డ్ ప్రీమెక్యూర్ దినోత్సవాన్ని గురువారం చిన్నారులు వాళ్ళ తల్లిదండ్రుల మధ్య ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. గర్భిణీ స్త్రీలు ఆస్పత్రి లో నెలలు నిండకముందు పుట్టిన ప్రీమెక్యూర్ పిల్లలకు ఎటువంటి ప్రాణ నష్టం కలగకుండా కాపాడడంలో విజయవంతంగా వైద్యం అందించడం లో ముందుందని ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో వైద్య బృందం వెల్లడించారు. ఆరు నెలలు ప్రీమెక్యూర్ 375 గ్రాములు ఉన్న బాలికను ఎటువంటి ప్రాణనష్టం కలగకుండా శాస్త్ర చికిత్స జరిపి కాపాడడంలో దక్షిణాసియాలోనే 8కార్యలు నెలకొల్పిందన్నారు.

అలాగే మన రాష్ట్రంలో 430 గ్రాములు బరువుతో 26 వారాల బాలికను కూడా శాస్త్ర చికిత్స ద్వారా ఎటువంటి ప్రాణనష్టం కాపాడిన రాష్ట్రంలో మొదట పిల్లల ఆసుపత్రిగా రెయిన్బో గుర్తింపు పొందిదన్నారు. ఆస్పత్రిలో నిష్ణాతులైన పిల్లల వైద్యులు, నర్సింగ్ సిబ్బంది కారణంగా అత్యంత మెరుగైన వైద్య సేవలు అందించగలుగుతున్నామని వైద్య బృందం తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ అవినాష్ ,డాక్టర్ రాగసుధ, డాక్టర్ సందీప్ ,డాక్టర్ విశాల్, డాక్టర్ శైలజ, డాక్టర్ అశ్వంత్ రెడ్డి ,నర్సింగ్ ఇంచార్జ్ ఉష, ఆస్పత్రి జనరల్ మేనేజర్ ఆనీల్ ,ఆపరేషన్ మేనేజర్ మనోజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పిల్లలకు బహుమతి కిట్లను వైద్యులు పంపిణీ చేశారు.

నాంది ఫౌండేషన్ సేవలు అమోఘం

అరిలోవ, (విశాఖ సమాచారమ్): విద్యార్థులకు మంచి విద్యను అందించాలని సేవా దృక్పథంతో నాంది ఫౌండేషన్ వారు కృషి అమోఘమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె రెండవ జోన్ పరిధిలోని తోట గురువు మండల ప్రజా పరిషత్ పాఠశాలలో నాంది ఫౌండేషన్ వారి సహకారంతో 50 మంది స్కూల్ విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నగరం మేయర్ మాట్లాడుతూ విద్యార్థులకు మంచి విద్యను అందించేందుకు వారికి మౌలిక వసతులు కల్పించేందుకు నాంది ఫౌండేషన్ వారు కృషి అమోఘమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి కొనియాడారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రతి స్కూల్లోని విద్యార్థులకు మంచి విద్యాబోధన అందించాలని సంకల్పించి నాడు నేడు పనుల్లో భాగంగా ప్రతి స్కూలును అభివృద్ధి చేయడంతో పాటు ఇంగ్లీష్ మీడియం ను ప్రవేశపెట్టారని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూలు కిట్లు లో భాగంగా బ్యాగులు బూట్లు బట్టలు తరతర వస్తువులు అందిస్తున్నామని తెలిపారు.

అలాగే నాంది ఫౌండేషన్ యాజమాన్యం కూడా కొన్ని పాఠశాలను ఎంపిక చేసుకొని ఆయా పాఠశాలలో విద్యార్థుల కొరకు ఇంగ్లీషు, మాథ్స్ ,సైన్సు ఉపాధ్యాయులను తమ సొంత నిధులతో ఏర్పాటు చేసి విద్యార్థులకు మంచి విద్యను అందించేందుకు కృషి చేస్తున్నారని అందుకు వారిని అభినందిస్తున్నామని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు వి విశ్వనాథం, వైస్ఆర్సిపి సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్, కే మోహన్ రావు, ఒమ్మి చెన్నారావు, పేరెంట్స్ కమిటీ అసోసియేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఫ్రీ మెచ్యూర్ బేబీ లకు అధునాతన చికిత్స.. డాక్టర్ వీర్రాజు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): ఫ్రీ మెచ్యూర్ బేబిలను అడ్వాన్సుడ్ సైంటిఫిక్ వే ఆఫ్ ట్రీట్మెంట్ ద్వారా ఆరోగ్య బేబిగా మార్చువర్చిని ది టీమ్ హాస్పిటల్ అధినేత డాక్టర్ బి హెచ్. పి.యస్. వీర్రాజు తెలిపారు. ప్రపంచ ఫ్రీ మెచ్యూరిటీ డే సందర్భంగా గురువారం ఉదయం టీమ్ హాస్పిటల్ నందు జర్నలిస్టులతో మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా వీర్రాజు మాట్లాడుతూ, ఇండియాలో రోజుకు దాదాపు 65,500 మంది నవ జాత శిశువులు జన్మిస్తున్నారని,వారిలో ప్రతి పదిమందిలో ఒకరు ఫ్రీ మెచ్యూరిటీ బేబీగ పుడుతున్నారని తెలిపారు. ఇటువంటి శిశువులకు తమ టీమ్ హాస్పిటల్ లో 24/7 లెవెల్ 3 నియోనెటల్ ఐసియు కేర్ మరియు ఫ్రీడియాటిక్ సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య వంతమైన భావి భారత పౌరులను తయారు చేయడం తమ లక్ష్యమని వీర్రాజు తెలిపారు. ఫ్రీ మెచ్యూర్ బేబీ అంటే మరణమే భావించేవారని, ఇప్పుడు ఆ పరిస్థితులు అధిగమించమాని తెలిపారు. జెనటల్స్ ఇన్ఫెక్షన్, మిస్ క్యారేజ్, అబార్షన్, కవల పిల్లలు, జెనిటిక్స్ ,చిన్న వయసులో గర్భం దాల్చడం ,కాన్పు కాన్పుకు మధ్య తక్కువ సమయం, స్మోకింగ్, డ్రింకింగ్ వంటి కారణాలు కారణంగా ఈ ఫ్రీమెచ్యూర్ బేబిలు జనవానికి కారణం అని తెలిపారు. తల్లికి బలమైన తిండి, నిరంతరం డాక్టర్ల పర్యవేక్షణ, ఫ్రీమెచ్యూర్ బేబి చక్కటి నిద్ర, తల్లి మరియు బిడ్డ బయట తిరగకుండా ఇంట్లోనే ఉండటం వంటి , ముఖ్యంగా తల్లి పాలు ఇవ్వడం వంటి జాగ్రత్తలు ద్వారా ఇటువంటి సమస్య అధిగమించవచ్చు అని తెలిపారు.ఈ సమావేశంలో డాక్టర్ కరుణ , డాక్టర్ సరిత, డాక్టర్ సొందర్య, డాక్టర్ లక్ష్మి రాఘవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ కారణాలతో జన్మించిన ఫ్రీమెచ్యూర్ బేబిలను టీమ్ హాస్పిటల్ లో ఇచ్చిన వైద్యం ద్వారా ఆరోగ్యవంతంగా మారిన శిశువుల తల్లులు మీడియాతో మాట్లాడారు.

వి.ఎం.ఆర్.డి.ఏ పార్కుల సందర్శకులకు ముఖ్య గమనిక

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విఎంఆర్డిఏ ఆధీనంలో ఉన్న కురుసుర సబ్మెరైన్ మ్యూజియం, కైలాసగిరి హిల్ పార్క్, హెల్త్ ఏరినాల యొక్క ప్రవేశ రుసుము (Entry టికెట్ ధరలు) మరియు హెల్త్ ఏరినా వాకర్స్ చందా రుసుము, తెన్నేటి పార్క్ యొక్క కార్ పార్కింగ్ రుసుములను మెరుగైన నిర్వహణ దృష్ట్యా HOD కమిటీ సిఫార్సు మేరకు స్వల్పంగా పెంచడమైనదని మెట్రోపాలిటన్ కమీషనర్ శ్రీ ఏ.మల్లికార్జున, ఐ.ఏ.ఎస్ వారు తెలిపారు.

ఇందులో భాగంగా కురుసుర సబ్మెరైన్ మ్యూజియం యొక్క ప్రవేశ ప్రస్తుత రుసుము (Entry టికెట్ ధరలు) పెద్దలకు రూ: 40/-, పిల్లలకు రూ: 20/-, స్కూల్ పిల్లలకు (గ్రూప్) రూ: 10/- ఉండగా కొత్త ప్రవేశ రుసుము పెద్దలకు రూ: 70/-, పిల్లలకు రూ: 40/-, స్కూల్ పిల్లలకు (గ్రూప్) రూ: 20/- పెంచడమైనదని, అలాగే కైలాసగిరి హిల్ పార్క్ ప్రస్తుత ప్రవేశ రుసుము పెద్దలకు రూ: 5/- ఉండగా , కొత్త టికెట్ రుసుము పెద్దలకు రూ: 10/- గా నిర్ధారించడమైనదని తెలిపారు.

అంతేకాకుండా హెల్త్ ఏరినా కు ఇప్పటివరకు ఎటువంటి రుసుము విధించబడలేదని ప్రస్తుతం మెరుగైన నిర్వహణ దృష్ట్యా ప్రవేశ రుసుము పెద్దలకు రూ: 10/- గా నిర్ధారించగా, 12 సంఎల లోపు వారికి ఉచిత ప్రవేశం కల్పించడమైనదని తెలిపారు. అలాగే హెల్త్ ఏరినా డైలీ వాకర్స్ కొరకు నెలవారి చందా రూ: 50/-, సంవత్సర చందా రూ: 500/- గా నిర్ధారించబడినదని తెలిపారు. తెన్నేటి పార్క్ యొక్క కార్ పార్కింగ్ సౌలభ్యం నేటివరకు ఎటువంటి రుసుము విధించబడలేదని, అధిక ట్రాఫిక్ సమస్య దృశ్య మెరుగైన నిర్వహణ నిమిత్తము ఒక్క కార్ కు 3 గంటల పార్కింగ్ నకు రూ:10/- గా నిర్ధారించడమైనదని తెలిపారు. అలాగే TU - 142 మ్యూజియం లో వీడియో కెమెరా అనుమతి కొరకు టికెట్ ధర రూ: 200/- గా నిర్ధారించడమైనదని తెలిపారు.

పై పేర్కొన్న ధరలు తేదీ: 01-12-2022 నుంచి అమలు చేయడం జరుగుతుందని, అలాగే సింగల్ వాడుక ప్లాస్టిక్ వినియోగ నిషేదతను పాటించాలని సందర్శకులకు విజ్ఞప్తి చేసారు.

ప్రతి ఒక్కరికీ వైద్య సేవలు అందించడమే లక్ష్యం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం మండలంలో పెదబంబపల్లి పి.హెచ్.సి వైద్య అధికారి డాక్టర్ అనూష ఫ్యామిలీ ఫిజిషియన్ భాగంలో పుట్టారు గ్రామం లోగురువారం వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అనూష వైద్య అధికారి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వ వైద్య సేవలు అందాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. అలాగే గ్రామంలో రోగులకు వైద్య పరీక్షలు తనిఖీలు నిర్వహించారు. అవసరమైన రోగులకు మందులు ఇవ్వడం జరిగినది. అవసరమైన వారికి ప్రతి 15 రోజులకి ఒకసారి గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. అలాగే ప్రతి ఒక్క రూ ఈ వైద్య సేవలు వినియోగించుకోవాలని డాక్టర్ తెలిపారు.

బి టి రోడ్డుకు శంకుస్థాపన చేసిన నగర మేయర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగర ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు సాయి శక్తుల కృషి చేస్తున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె మూడవ జోన్, 16వ వార్డు పరిధిలోని కేఆర్ఎం కాలనీ, రజకవీధిలో జివిఎంసి నిధుల నుండి సుమారు రూ. 54 లక్షలతో తారు రోడ్డు నిర్మాణానికి విఎంఆర్డిఏ చైర్మన్ అక్రమాని విజయనిర్మల, వార్డు కార్పొరేటర్ మొల్లి లక్ష్మితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర ప్రజలకు మౌలిక వసతులు కల్పనే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో విశాఖ నగరం అభివృద్ధి చెందడంతో పాటు ప్రపంచ స్థాయిలో నగరానికి ప్రత్యేక గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు. వార్డులో ప్రధానంగా కాలువలు, తారు రోడ్లు, సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతులు కల్పించేందుకు వార్డు ప్రణాళికను సిద్ధం చేశామని తెలిపారు. ఒక్క మౌలిక వసతుల కల్పనే కాకుండా సంక్షేమ పథకాలు కూడా మన జగనన్న ప్రభుత్వంలో సమర్థవంతంగా చూడడం జరుగుతుందని, అందులో భాగంగానే 16వ వార్డులో రూ.54 లక్షలతో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీనివాస్, ఏపీఐజీసీ డైరెక్టర్ మొల్లి అప్పారావు, వైస్ఆర్ సిపి 16వ వార్డు అధ్యక్షుడు చొల్లంగి నాగేశ్వరరావు, సచివాలయం సెక్రటరీలు, స్థానిక వైస్ఆర్ సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఆర్సెట్ ఎంట్రన్స్‌లో అర్హత సాధించిన అభ్యర్థులకు 17,18 తేదీలలో ఇంటర్వ్యూలు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జెఎన్‌టియుకె ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ రీసెర్చ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్-2022 (ఏపి ఆర్‌సెట్)లో అర్హత సాధించిన అభ్యర్థులకు జెఎన్‌టియుకెలో డి.17.11.2022 గురువారం నుండి రెండు రోజుల పాటు డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ విభాగం ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో గౌరవనీయులైన ఉపకులపతి ప్రొ.జి.వి.ఆర్.ప్రసాదరాజు గారు బోర్డ్ ఆఫ్ స్టడీస్ (బిఓఎస్) చైర్మన్‌లు, విభాగాధిపతులు, ఇంటర్నల్ మరియు ఎక్స్‌టర్నల్ మెంబర్స్‌తో ఏపిఆర్‌సెట్-22 ఇంటర్వ్యూల నిర్వహణపై గురువారం ఉదయం సమీక్షించారు.

ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జి.వి.ఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ ఏపి ఆర్‌సెట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులకు ఈనెల 17 మరియు 18వ తేదీలలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఇంటర్వ్యూలకు హాజరైన అభ్యర్థులను మెరిట్ లిస్ట్ మరియు రోస్టర్ పాయింట్స్ ప్రాతిపదికన 2022-23 విద్యా సంవత్సరానికి గాను పిహెచ్‌డి కొరకు ప్రవేశాలు కల్పిస్తామని తెలియజేశారు.

ఈ నేపథ్యంలో గురువారం ఉదయం నిర్వహించిన ఇంటర్వ్యూలకు 42మంది హాజరు కావాల్సి ఉండగా 31 మంది హాజరయ్యారయని, వారికి ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు డైరెక్టర్ అడ్మిషన్స్ ప్రొ.ఏ.కృష్ణమోహన్ తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరైన వారిలో అరుగురికి ప్రొవిజనల్ సర్టిఫికెట్స్ మరియు ఓడిలు లేనందున ఇంటర్వ్యూలకు అనుమతించలేదన్నారు.

ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ.కె.వి.రమణ, రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావు, డైరెక్టర్ అకడమిక్ ఆడిట్ (డిఎఎ) ప్రొ.సిహెచ్.సాయిబాబు, ఆర్&డి డైరెక్టర్ ప్రొ.వి.రవీంద్ర, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ప్రొ.ఏ.కృష్ణమోహన్, ఐబిఎస్&టి డైరెక్టర్ ప్రొ.జి.ఏనురత్నం, డిఏపి ప్రొ.కెవిఎన్జి.మురళీకృష్ణ, బోర్డ్ ఆఫ్ స్టడీస్ (బిఓఎస్) చైర్మన్‌లు, విభాగాధిపతులు, ఇంటర్నల్ మరియు ఎక్స్‌టర్నల్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

మనబడి-నాడు నేడు రెండో దశ పనులు వేగవంతానికి చర్యలు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ, జూనియర్ కళాశాలల్లో చేపట్టిన రెండో దశ మనబడి-నాడు నేడు పనుల వేగవంతానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం అమరావతి నుంచి పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, కమిషనర్ ఎ.సురేష్ కుమార్.. అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మనబడి నాడు-నేడు పనుల పురోగతిని సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా.. విద్య, సమగ్ర శిక్ష, ఐసీడీఎస్ శాఖల అధికారులు, ఏపీఈడబ్ల్యూఐడీసీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి హాజరయ్యారు. మనబడి-నాడు నేడు రెండో దశ పనులకు సంబంధించి అదనపు తరగతిగదుల నిర్మాణ పనులు, కాంపౌండ్ వాల్, మరుగుదొడ్ల నిర్మాణం, డ్రాపౌట్ విద్యార్థుల వివరాలు, మధ్యాహ్న భోజనం తదితర అంశాలపై ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్.. జిల్లాల కలెక్టర్లతో చర్చించారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో మనబడి నాడు-నేడు రెండో దశ పనులపై ప్రత్యేకంగా దృష్టిపెట్టి నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. ప్రధానంగా అదనపు తరగతి గదులు, కాంపౌండ్ వాల్, మరుగుదొడ్ల నిర్మాణాలలో పురోగతి సాధించాలని తెలిపారు. ఇసుక, సిమెంట్ తదితరాలకు అవసరమైన ఇండెంట్‌ను ఎప్పటికప్పుడు పంపించాలన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించే విధంగా అధికారులు పర్యవేక్షించాలని కలెక్టరు అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.సుభద్ర, సమగ్రశిక్ష, పంచాయతీరాజ్, ఏపీఈడబ్ల్యూఐడీసీ, ఆర్‌డబ్ల్యూఎస్ సూపరింటెండెంట్ ఇంజనీర్లు నటరాజన్, ఎం.శ్రీనివాసు, కె.లక్ష్మణరెడ్డి, ఎం.శ్రీనివాసు, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్స్‌కు విజ్ఞప్తి !

- ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో ఓటు కొరకు నమోదు చేసుకున్న పట్టభద్రులందరికీ కృతజ్ఞతలు !
- సుమారు 2,69,535 ధరభాస్తులకై కృషి చేసి ఆ బాధ్యతను తమ భుజస్కంధాలపై వేసుకొని తమ వంతు సహాయ సహకారాలు అందించిన ఉద్యోగ, ఉపాధ్యాయ, న్యాయవాద, ప్రజా సంఘాలకు మరియు వాలంటీర్లకు నా హృదయపూర్వకమైన కృతజ్ఞతలు.

ఇంతవరకు నమోదైన ధరభాస్తులలో మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు మరియు కొత్త ధరభాస్తులకై ప్రభుత్వం మరలా నవంబరు 23 నుండి డిసెంబరు 9 వరకు అవకాశం కల్పించినందుకు సంతోషిస్తున్నాను.

సలహా సూచనలకు సంప్రదించండి : 9440357499

For Online Applications : https://ceoaperolis.ap.gov.in/AP_MLC2023/online2/form18.aspx

మీ ఓటు నమోదు ఉత్తరాంధ్ర అభివృద్ధికి నాంది...

ఉత్తరాంధ్ర MLC అభ్యర్థి
గంటి రవికుమార్
M.Com., M.B.A., M.J.M.C.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.